స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 320 • హైదరాబాద్ 12-12-62 బుధవారం • 6 పేజీలు 7 నయాపైసలు

నేఫా ప్రాంతంతో సాన్నిహిత్యం

పెంపొందించేందుకు ప్రభుత్వ చర్యలు

తేజ్‌పూర్, డిసెం 11: ఈశాన్యసరిహద్దు ఏజెన్సీ ప్రాంతాన్ని మిగతా అస్సాంతో ప్రస్తుతంకన్నా ఎక్కువగా సన్నిహితంగా ఉంచేందుకు చర్యలు తీసుకోబడుతాయి.

అస్సాం మైదాన ప్రాంత ప్రజలు నేఫాలో ప్రజలపై ఆర్థికంగా పెత్తనం వహించకుండా చేయబడుతుంది. నేఫా ప్రాంత వైశాల్యం 32 వేల చదరపుమైళ్ళు. ఇది సముద్రమట్టంకన్నా 3 వేల నుండి 15 వేల అడుగుల ఎత్తువరకుకల పర్వతాలతో నిండివున్నది. వ్యవసాయదారులు కొద్దిఇట్లలో నేఫాలోస్థిరపడేందుకు ప్రభుత్వం ఇప్పుడు ప్రోత్సహించడలుస్తున్నది.

రాష్ట్రంలోని నిరుద్యోగులు

జూన్ ఆఖరుకు లక్షా 16 వేలమంది

హైదరాబాదు, డిసెం 11: ఆంధ్రప్రదేశ్‌లోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల యందలి రిజిస్టర్లలో నమోదయి ఉన్న నిరుద్యోగులసంఖ్య 1962 జూన్ 30 నాటికి 116670 లు ఉంది.

వీరిలో 9994 గురు గ్రాడ్యుయేట్లు పోస్టు గ్రాడ్యుయేట్లునని రాష్ట్రశాసనసభలో కార్మికమంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి తెలిపారు.

నిరుద్యోగులయిన అండర్ గ్రాడ్యుయేట్లు 4459 మంది, మెట్రిక్యులేట్లు 25628, ఇతరులు 83603 మంది ఉన్నట్లుకూడా మంత్రి వెల్లడించారు.

101614

ఇండియా-చైనా సరిహద్దువివాదంపై ఒక నిర్ణయానికి రాలేనిస్థితి

కమ్యూనిస్టులు, స్వతంత్రపార్టీ వారి ప్రచారాలు

శాసనమండలిలో ముఖ్యమంత్రి విమర్శ

హైదరాబాద్, డిసెం 11

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో కమ్యూనిస్టులు స్వతంత్ర పార్టీవారు ప్రజలను నైతికంగా బలహీనపరచే ప్రచారానికి దిగారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ఆరోపించారు.

రాష్ట్ర శాసన మండలిలో చైనా దురాక్రమణను ఖండించే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ వీరు ఈ దురాక్రమణను ఎదుర్కొనడంలో భారత ప్రభుత్వ విధానాన్ని బలపరచారు. స్వతంత్రపార్టీవారు భారతప్రభుత్వం ఈ తప్పిదాలను పొరపాట్లను చేసిందని ప్రచారం సాగిస్తున్నారని కొందరు మన జాతీయవాయకులగూడా దూషిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

కమ్యూనిస్టుల అరెస్టులప్రస్తావిస్తూ జాతీయ భద్రత దృష్ట్యా నేరాలకు పాల్పడిన వారు ప్రజల ఆగ్రహానికి గురికాకుండా చేసేందుకు ఈ అరెస్టులు జరిగాయన్నారు ముఖ్యమంత్రి.

గడచిన మూడు శతాబ్దాల సంఘటనల ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి కమ్యూనిస్టులు మొదటినుంచి జాతి ప్రయోజనాలకు భిన్నముగానే నడుస్తున్నారన్నారు. ఇప్పుడు వారు చైనావారు మన భూభాగంపై దురాక్రమణ జరుపలేదని ప్రజలకు చెప్పుతున్నారని మరికొందరు రహస్య జీవితాన్ని గడుపుతున్నారని ఇట్టివారిపై భారత కమ్యూనిస్టు పార్టీ ఎందుకు చర్యతీసుకోరాదని ప్రశ్నించారు.

భారత ప్రభుత్వము అనుసరించే తటస్థ విధానంవల్ల కలుగుతున్న ప్రయోజనాల పేర్కొంటూ ఈ విధానాన్ని పాశ్చాత్య రాజ్యాలు ఆహ్వానించాయని కొనకు కమ్యూనిస్టు దేశాలుగూడా చైనా పక్షం వహించకుండా అది జరిపిన దురాక్రమణను నిరసించే విధంగా చేస్తున్నదనిఅన్నారు ముఖ్యమంత్రి. రాష్ట్ర ప్రభుత్వం దేశ రక్షణనిధికయి ఎంత తోడ్పడుతున్నదో వివరించారు. మూడు సార్లు కోట్ల రూపాయల రక్షణనిధికయి వసూలు చేయ పంపగల్గినామని, అంటనగరాలలో కనీసం ఒకకోటిరూపాయలన్నా వసూలు కావాలని కోరారు వీరు. శాసనమండలి సభ్యులు తమతమ నియోజక వర్గాలకువెళ్ళి రక్షణనిధికి ఎక్కువవసూళ్ళు జరిగేలా చూడాలన్నారు.

సైనికకుటుంబాలకు ప్రభుత్వము అండదుగూడుగా యివ్వ నిర్ణయించిందని సైనికుల పిల్లలకు ఉచితముగా విద్యగరువ పడుతుందని మన రాష్ట్రంలో ఆహారోత్పత్తిని పెంచడానికి గూడా తగుచర్యలు తీసుకొనబడినాయని ముఖ్యమంత్రి తెలిపారు. మనం చైనాతో స్నేహాన్ని కోరగా జరిగిన మోసగించి దురాక్రమణ జరిపిందన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల సవరణ బిల్లు

న్యూఢిల్లీ, డిసెం 11

రాజ్యసభ నేడు వర్కింగ్ జర్నలిస్టుల సవరణ బిల్లు పరిశీలనను ప్రారంభించింది. ఈ బిల్లును నేడు చర్చలో పాల్గొన్న సభ్యులంతా ఆహ్వానించారు. రేపు ఉభయపక్షాల రాజ్యసభ పరిశీలన ముగియగలదు.

లోకసభ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, డిసెం 11

లోకసభ అత్యవసర సమావేశం నేడు వాయిదా పడింది. తిరిగి జనవరి 21వ తేదీన లోకసభ సమావేశం ప్రారంభమవుతుంది.

స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ పక్షులు తమ తమ నియోజకవర్గాలకు వెళ్ళి రక్షణనిధిని బలపరచాలని ఈ సమావేశంలో కనబరచిన ఐక్యతను ఉత్సాహాన్ని కొనసాగించాలని కోరారు.

నిజాం అశక్తత

న్యూఢిల్లీ, డిసెం 11

నిజాం తనకు ఏటా లభించే రు. 50 లక్షల ప్రివిపర్సునుండి జాతీయ రక్షణనిధికి ఏమీఇవ్వగలిగే స్థితిలో లేనట్లూ తెలిపాడట. నిజాం ఈ వరకే రక్షణ నిధికై రు. 3 లక్షల విరాళమిచ్చారు.

దోపిడిదొంగలచే పదిమంది వధ

భోపాల్, డిసెం 11

మధ్యప్రదేశ్‌లోని దాటియాజిల్లా గమాన్‌పూర్ గ్రామస్తుల పదిమంది గత ఆదివారంరాత్రి సాయుధ దొంగలు తుపాకులతో కాల్చివేసారు. వీరిపై నలుగురిమంది దొంగలుపడి ఈ హింసాకృత్యాన్ని జరిపారట.

ముఖ్యమంత్రి డా॥ నీలం సంజీవ రెడ్డి దీనంబరు 19వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాదునుంచి బయలు దేరి విజయవాడ వెళ్తారు. ఏలూరు పాలకొల్లు, నర్సాపూరు, భీమవరం, జువ్వలపాలెం, అక్కిలి, తణుకు, కాజీ వల్లిగూడెం, వల్లూరు, కొప్పూరు, గుడివాడ, బందరు, మచిలిపట్నంలలో పర్యటించి దీనంబరు 24 వ తేదీన మంగళగిరి చేరుకుంటారు.

కొలంబో సమావేశ రాజ్యాల చర్చల సరళి

కొలంబో డిసెం 11

ఇండియా-చైనాలు తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకునేందుకు అనువుగా సంప్రదింపులు ప్రారంభించడానికి కొన్ని ప్రతిపాదనల దూపొందించుటకై ఇక్కడ సమావేశమవుతున్న ఆరు తటస్థరాజ్యాలు ఒక కమిటీని వేశాయి. ఈ కమిటీలో ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఇండోనేషియా బర్మాప్రతినిధులు కలరు.

ఈ మూడురాజ్యాల కమిటి నేటిమధ్యాహ్నం సమావేశమైనది. కాని ఇది ఒక నిర్ణయానికి వచ్చినటుల కాన్పించడంలేదు.

ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇండోనేషియా ప్రతినిధి వర్గాలు ఆరు రాజ్యాల సమావేశ పరిశీలనకై కొన్ని ప్రతిపాదనల చేశాయని తెలుస్తున్నది.

రెండురోజులకొరకే వర్ధిల్లవలసిన ఈ ఆరురాజ్యాల సమావేశం రేపు గూడా జరుగుతుంది. రేపటికి గూడా దీని పరిముగియకపోతే గురువారం గూడా సమావేశం కొనసాగవచ్చును. ఘానా ప్రతినిధివర్గనాయకుడు ఒపోరి అట్టా రేపటితో ఈ సమావేశం పూర్తి కావచ్చునిఆశిస్తున్నాడు. "ఇండియా, పాకిస్తాన్‌లు తమ సరిహద్దు పొడవునా తటస్థ ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలన్న మీ ప్రతిపాదన ఏమైంది?" అని ప్రశ్నించగా అదిపరిశీలింపబడుతున్నది అన్నారు వీరు.

కొలంబోలో సమావేశమవుతున్న ఈ ఆరు రాజ్యాలు ఇండియా-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి నిర్మాణాత్మకమైన ప్రతిపాదన చేయగలుగుతాయన్న నమ్మకం తగ్గిపోతున్నదని పి.టి.ఐ.విలేకరి శాస్త్రాన్నాడు. ఘానా ప్రతినిధివర్గం ప్రస్తుత సమావేశాన్ని చాలించి ఆక్రాలో తటస్థరాజ్యాల విస్తృతసమావేశాన్ని ఏర్పాటుచేయాలని ఒకసూచన చేసిందట. నేపాలంగూనుకు వెళ్ళిపోయిన బర్మా నాయకుడు జనరల్ నెవిన్ ఈ సమావేశం ఎట్టిప్రతిపాదనను చేయరాదని వివాదగ్రస్త రాజ్యాలు రెండూసమావేశమయ్యేలా చేయడం ఉత్తమమని అభిప్రాయపడినాడట. ఈ తటస్థ రాజ్యాలలో ఏ రెండూగూడా ఒక పక్షాభిప్రాయానికి రాలేకపోతున్నాయట. ఐక్యఅరబ్ రిపబ్లిక్ భారతదేశాన్ని పూర్తిగా బలపరుస్తున్నా చైనా తన ఫార్ములా అంగీకరించాలంటే కొన్నిమినహాయింపుల ఇవ్వకతప్పదని తలుస్తున్నదట. మొత్తానికి ఈ రాజ్యాలన్నీ ఎవరికి భారీ యమువాటికి అన్నధోరణినే అనుసరిస్తున్నాయట. కైరోప్రతిపాదనను బలపరచ ఘానాసిద్ధమేనట. మిగతా దేశాలు ఒక ప్రతిపాదనను అంగీకరిస్తే తమ ఆక్షేపణం ఏమీలేదన్నట్టు కాంబోడియా ప్రతినిధివర్గం ఉన్నది. ఇండోనేషియా కొంతవరకు ఐక్యఅరబ్ రిపబ్లిక్‌ను సమర్థించేదిగా ఉన్నదట. సిలోన్ ధోరణిచూస్తే అది భారతఅభిప్రాయాన్ని బాధనసరిగా అర్థంచేసుకున్నట్టులేదు. బర్మా తన ప్రత్యేకపరిస్థితిదృష్ట్యా (ఇండియా-చైనాకు హద్దుగుడేశం కావున) ఏదో ఈ వివాదం శాంతియుతంగా పరిష్కారం కావాలని కోరుతున్న దేశానికాను పక్షంవైపు మొగ్గుచూపి ఇష్టపడటం లేదు.

తమదేశం భారతదేశానికి వ్యతిరేకంగా జరిపిస్తున్నట్టు బయటికి సమాచారం పొక్కకుండుకు బర్మాప్రతినిధి వర్గం నేటిసమావేశంలో ఆత్రపడే పణను తెలిపిందట.

చైనా-ఆసియా ఐక్యత

చౌఎన్‌లై సరికొత్త నినాదం

హాంగ్‌కాంగ్, డిసెం 11

చైనా-ఇండియా సరిహద్దు వివాదంలో పరిష్కారానికై చేరుగా ఉభయరాజ్యాలు సంప్రదింపులుజరుపుకొనేందుకు కొలంబో సమావేశ రాజ్యాలు తోడ్పడగలవన్న ఆశాభావాన్ని చైనా ప్రధాని చౌఎన్‌లై గతరాత్రి వెల్లడించాడు.

పాకిస్తాన్ రాయబారి ఎస్.ఎం. రజా తన గౌరవార్థం నిన్నయిచ్చిన విందునందర్భంగా మాట్లాడుతూ చైనా ప్రధానిచౌఎన్‌లై చైనా ఎల్లవేళలా శాంతియుత విదేశాంగ విధానాన్నే తప్పక అనుసరిస్తున్నదన్నాడు. ఆఫ్రికా, ఆసియాదేశాల మధ్య సమస్యలన్నీ శాంతియుత పద్ధతులద్వారానే పరిష్కారం కావాలని చౌఎన్‌లై అన్నాడు.

చౌఎన్‌లై తన ప్రవచనంలో అమెరికా "సామ్రాజ్య వాదుల్ని" దుయ్యబట్టాడు. ఆఫ్రికాయా దేశాల్లో పరస్పరం ఉన్నవిభేదాల్ని ఆధారం చేసుకొని బాటిమధ్య ద్వేషాన్ని అమెరికా రెచ్చగొడుతున్నదని చౌఎన్‌లై విమర్శించాడు. ఈ సామ్రాజ్యవాద పన్నాగాలు ఫలించకుండా చైనా-ఆసియా ఐక్యకపటిష్టం కావాలని చౌఎన్‌లై ఉద్ఘాటించాడు.

బంగారు బాండ్లకు 60 లక్షల విలువచేయు జవహరివిరాళం

విశాఖపట్నం సభలో రాష్ట్ర గవర్నర్‌కు విద్యామంత్రి సమర్పణ

విశాఖపట్నం, డిసెం 11

భారత సైనికుడు నేటి పోరాటములో చైనాసైనికుని కన్నా మించి అధికృత సంపాదించినంత మాత్రాన సరిపోదని రాష్ట్రగవర్నర్ శ్రీ ఎస్. యం. శ్రీనగేష్ మొన్న యిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు. భారత దేశములోని ప్రతిపౌరుడు అతడు వ్యవసాయదారుడయినా, కూలీగానున్నా, శ్రీ సుశిక్షిత కార్మికుడయినా సైనికుల కన్నా మిన్నగా వుండేందుకు విధిగా యత్నించాలని విజ్ఞప్తి చేస్తూ నేడు జరుగుతున్న యుద్ధములో భారత ప్రజలు చేతలు వారి కార్యకలాపాలు లీనమయివున్న విషయాన్ని గమనించాలన్నారాయన.

గ్రామాలస్థాయిలోను, యుద్ధరంగములోను దళలవారీగా జరిగే సమరసన్నాహాలు ఒకదానికొకటి పరస్పర అదారభూతములై వుంటాయన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారాయన. విశాఖపట్నం జిల్లాపంచాయతీ అధ్యక్షులు రాజాసీతారామరాజు రక్షణ నిధికి విరాళముగా రూ. 3 లక్షలకు పైగా నగదు కొంతబంగారాన్ని రాష్ట్రగవర్నరు శ్రీ నగేష్‌కు సభలో సమర్పించారు. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి.వి.జి. రాజు రూ. 60 లక్షలు విలువ చేయు ఆభరణాలు, అమూల్య రత్నాలను రాష్ట్ర గవర్నరు సమర్పిస్తూ వీటిని విక్రయించి తద్వారా వచ్చే ధనము బంగారుబాండ్లకయి వినియోగించవలసిందని ప్రభుత్వానికి సూచించారు. మొన్న వుదయము జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో గవర్నరు శ్రీ ఎస్. యం. శ్రీనగేష్ మాట్లాడుతూ రక్షణనిధికి ధరకనక రూపములలో భూరివిరాళాలు ఇవ్వవలసిందని విజ్ఞప్తిచేశారు.

6 కోట్ల 31 లక్షలకు పైగా సప్లిమెంటరీ గ్రాంట్లకు డిమాండ్లు

శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రతిపాదన

హైదరాబాదు, డిసెం 11

1962-63 సంవత్సరానికి రు. 6 81, 52,600 గ్రాంట్లకై సప్లిమెంటరీ డిమాండ్లను ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డినేడు ప్రవేశపెట్టారు. ఈ మొత్తములో రు. 1,57,03,100 రెవిన్యూకు రు 4 94,49,500 ఇతర పద్దులకు సంబంధించి యున్నవి.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో న్యూక్లియర్ ఫిజిక్స్ అభివృద్ధికి, న్యూక్లియర్ పరిశోధన ప్రయోగశాలలనిర్మాణానికు ప్రభుత్వం యివ్వనున్న మొత్తంకూడ సప్లిమెంటరీడిమాండ్లలోచేర్చబడింది ఈ పథకానికి మొదలు 80 లక్షలు ఆ తర్వాతప్రతిసంవత్సరం రు. 5.3 లక్షలు ఖర్చవుతుంది. డిమాండ్లలోపాటు జత పరచబడిన ఒక నోటులో ఆంధ్రవిశ్వవిద్యాయానికి 5 లక్షలమంజూరు చేయబడినట్లు తెలుపబడింది.

కోరుకొండ సైనిక పాఠశాల మూడవదశ అభివృద్ధికి, ఎన్.సి.సి. మరియు ఎన్.సి.సి. రైఫిల్ క్యాడెట్ల ఫంపోరభృతికి, ఇండియన్ పరిశైన్సు కార్పొరేషనుపరిధిలోనున్నట్టి నష్ట పరిహారానికి, శ్రీశైలం ప్రాజెక్టు ప్రాథమిక పనులకు, బిలిమెలకాని నిర్మాణానికి, తుంగభద్ర కాలువకు, పోరంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తాలు కూడా ఈ డిమాండ్లలో నున్నవి.

అస్వస్థ సైనికులకు రెడ్‌క్రాస్ సంస్థ సహాయం

న్యూఢిల్లీ, డిసెం 11

సైనిక వైద్యశాలలలో నున్నట్టి అస్వస్థులు, గాయపడ్డ సైనికుల విహారార్థం భారత రెడ్‌క్రాస్ సంస్థ గతవారం 704 ఉన్నిఉడుపులు, 50 0 సిగరెట్లు, 10 ఓవల్టిన్ డబ్బాలు, 216 యితర వస్తువులు, పుస్తకాలు సైనికాధికారులకు కప్పజెప్పింది.

రెడ్‌క్రాస్ సంస్థ నేడొక పత్రికా ప్రకటనచేస్తూ నేఫా కాందిశీకుల సహాయార్థం 250 బ్లాంకెట్లు 200 ఉన్నిఉడుపులు, 1000 యితర ఉడుపులు, 540 పౌండ్ల పాలపొడి, కొన్ని వేలవిటమిన్ టాబ్లెట్లు, మందులుగూడ పంపబడ్డాయని తెల్లడించింది.

గతవారం ప్రారంభించిన 15ప్రాథమిక చికిత్సాకేంద్రాలతో 65ప్రాథమిక చికిత్సా కేంద్రాలు, 3 హోంనర్సింగ్ కేంద్రాలతో 18 నర్సింగ్ కేంద్రాలు ఢిల్లీ రెడ్‌క్రాస్ ఆధ్వర్యమున పని చేయుచున్నవని పత్రికా ప్రకటనలో యుంది.

రెడ్‌క్రాస్ సరఫరా చేసిన ఉన్నిలో మహిళలు 100 ఉన్నిఉడుపులు కయూరు చేశారు. రక్తదాతలకు నమోదైన వారిసంఖ్య 1600 కు పెరిగింది.

క్రిష్ణా-గోదావరి జలాలపై 1951 ఒప్పందం

బుట్టు దాఖలు చేయాలని మైసూర్ ముఖ్యమంత్రి వాదన

బెంగ్లూర్, డిసెం 11

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదంపై గుల్హాతికమిషన్ నివేదికవల్ల తేలిన యదార్థాంశాల భారతప్రభుత్వం గుర్తించాలని 1951 లో ఈ నదులకు సంబంధించిన రాష్ట్రాలమధ్య కుదిరినదని చెప్పబడే ఒప్పందాన్ని అనుసరించి లేదేయబడే వాదనలను మూలకుపెట్టాలని మైసూరు ముఖ్యమంత్రి ఎస్. నిజలింగప్ప నేడు కోరారు.

మైసూర్ రాష్ట్ర శాసనసభలో ఈ నదీజలాల వివాదంపై ఒక ప్రకటన చేస్తూ 1951 ఒప్పందం ఏదో త్వరగా పడి చేసుకున్నదేగాని అన్నిఅంశాల మూలంకుషంగా చర్చించి వివరాల సేకరించి చేసుకున్నదికాదని ఈ అంశాన్ని గుల్హాతికమిషన్ పస్తావం చేస్తున్నదని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఆ పాత ఒప్పందాన్ని అనుసరించి జరిగిన జలాలపంపిణీ పరిగాలేదన్న మైసూరు ప్రభుత్వ వాదనను గుల్హాతికమిషన్ రిపోర్టు న్యాయమని నిరూపించుతున్నదని మైసూరు ప్రభుత్వం 1951 నాటి పత్రం ఒప్పందాన్ని ధృవీకరించలేదని పక్షులు గమనించాలని వీరు కోరారు. ఆ ఒప్పందంకింద జలాలపంపకము చాలా అన్యాయంగాజరిగిందని ముఖ్యముగా అప్పుడు బొంబాయి రాష్ట్రంలోగల కన్నడప్రాంత ప్రయోజనాలు నిర్లక్ష్యం చేయబడినవిఅని తెలిపారు వీరు.

గుల్హాతికమిషను ఒక సంవత్సరము పైగా ఈ రాష్ట్రాలపర్యటించి కాలవలనిచిత్రాలను సాంకేతిక సమాచారాన్ని సేకరించిన ఈనదులు ఇచ్చేనీరును మాటికిమారుపాళ్లు మరింపు చేయలేకపోయిందని నిజలింగప్ప అన్నారు.

గుల్హాతికమిషన్ నివేదికవల్ల తేలిన మరొకఅంశం ఈ రాష్ట్రాలు కోరుకున్నంతగా కృష్ణా-గోదావరినదులు నీరు ఇవ్వలేమనేది. అందువల్ల ఈ నదీజలాల పంపకంలో సమమైన విధంగా అన్ని రాష్ట్రాలకు నీరు లభించేలా చూడాలిఅని వీరు కోరారు.

హేగ్‌కోర్టుకు సరిహద్దు వివాదం

తమ ప్రతిపాదనపై ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెం 11

చైనా తన సైన్యాల నెపాలీ 8 వ తేదీకి పూర్వపు స్థానాలకు ఉపసంహరించుకునే పక్షంలో ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయ స్థానానికి నివేదించవచ్చునని తాము నిన్నటేసిన ప్రకటన క్రొత్తదికాదని ఈ వివాద పరిష్కారానికి సూచింపబడే యితర ప్రతిపాదనలతో పాటు ఈ ప్రతిపాదనను గూడా పరిశీలించవచ్చని తమ అభిప్రాయమని నేడు ప్రధాని నెహ్రూ పార్లమెంటులో స్పష్టీకరించినట్టుల తెలుస్తున్నది.

త్వరలోనే కాంగో నుండి భారత సేనల రాక

సమితి ఉన్నత కార్యదర్శి జవాబులేఖ వ్రాతడట

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

సాధ్యమైనంత త్వరలో కాంగోలోను యితరత్రా ఐక్యరాజ్య సమితి అవ్యవస్థ పరిదేస్తున్న భారత సేనల్ని పంపించి చేయాల్సిందిగా పంపబడిన అభ్యర్థనను అనుసరించి చర్యలుతీసుకోడానికి పద్ధతాట్లకై ప్రయత్నిస్తానని సమితి కార్యదర్శి ప్రధాని ఉథాంట్ భారత ప్రభుత్వానికి తెలిపాడు.

నేడీ అంశాన్ని లోకసభ ప్రశ్నోత్తరాల సమయములో ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడించారు. చైనా అల్టిమేటం దృష్ట్యా కాంగోలోను, గాజాలోను పని చేస్తున్న భారత దళాలను వాపసు పంపాలని ఇండియా కోరి ఉంది

ఐక్యరాజ్యసమితికి గాని స్నేహ రాజ్యాలకు గాని యిబ్బందులు కలుగకుండా సర్దుబాట్లు చేసుకున్నాక మన సేనల్ని కాంగోనుండి వాపసు తెప్పించుకోవాలనే ఇండియా భావిస్తున్నది. స్నేహ రాజ్యాలు మనకనే ఎలా యోలు చేస్తున్నాయి. ఈ సేనల్ని తెప్పించుకుంటూ ఆ రాజ్యాలకు యిబ్బంది కలిగించడము మనఅభిమతం కాదు అని శ్రీ నెహ్రూ వివరించారు.

త్రికోణపరిధిని శ్రీ నెహ్రూ లోకసభలో యీ సేవల విషయమై ప్రకటన చేసిన నాటికి యిప్పటికి పరిస్థితి ప్రగతి ఏమిటని ఆదార్య ఎస్.ఎం. రంగా ప్రశ్నించగా ఇప్పట్లోఇండియా తన కోరికను తెలిపిందని యిప్పుడు దానికి ప్రత్యుత్తరాలు చేస్తామని జవాబు వచ్చిందని అన్నారు.

అంతకు పూర్వం శ్రీ కెహెచ్. సి. మాథూర్ వేసిన స్వల్పవ్యవధి ప్రశ్నకు డిప్యూటీ మంత్రి శ్రీ దినేశ్ సింగ్ జవాబిస్తూ కాంగోను భారతసేనల్ని పంపడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఎట్టి కాల నిర్ణయమూ మాచించలేదన్నారు. అధ్యక్షత కాపిలో భారత సేనలు ఇండియాకు పంపబడుతాయని ఆయన వ్రాశాడట.

కేంద్ర ఆరోగ్య మంత్రి పర్యటన

ఉభయ గోదావరి జిల్లాల్లో

హైదరాబాద్, డిసెం 11

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా॥ డి. ఎస్. రాజు 1962 డిసెంబర్ 11వ తేదీనుంచి 20వ తేదీవరకు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటిస్తారు. ఆయన ఈ పర్యటనలో అనేక సమావేశాలకు హాజరవుతారు. ఆయా సమావేశాలలో మన భూభాగంపై చైనావారు జరిపిన దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిని గురించి ప్రసంగిస్తారు.

చెంఘిజ్ ఖాన్ రోజులను గుర్తుకుతెస్తున్న చైనా దాడి

టైమ్స్ పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెం 11

చైనా రాజ్యవిస్తరణతత్వం వలన ఇతర దేశాలకు కలిగే ప్రమాదాన్ని గురించి రెండు టైమ్స్ పత్రికలు హెచ్చరించాయి.

"టైమ్స్" పత్రిక ఒకవ్యాసములో యిలా వ్రాసింది:

"భారత దేశంపై చైనా జరిపిన దురాక్రమణ వెయ్యి సంవత్సరాల వాడు హులాగూ, చెంగిజ్ ఖాన్, తైమర్లేనులు ఇండియా, పర్షియా, అరబ్ దేశాలపైన జరిపిన దాడులను గుర్తుకు తెస్తున్నది.

చైనావల్లిస్తున్న "శాశ్వతమైత్రి" "శాంతియుత సహజీవనం" వంటి ధర్మప్రవచనాలను గురించి ప్రస్తావించి ఆ పత్రిక వ్యంగ్యంగా ఇలా వ్యాఖ్యానించింది: "ఆ రోజులలో బాండుంగ్ సూత్రాలు రూపొందించబడలేదు. ఆసియా, ఆఫ్రికాఖండమధ్య 'శాశ్వత మైత్రి', 'శాంతియుత సహజీవనం' వంటి పదజాలాలు కూడా ప్రచారములో లేవు."

"భారతదేశంలో చైనా దాడి జరపడంతో బాండుంగ్‌లో నిర్మితమైన "పేపర్ మేక" కూలడం మొదలు పెట్టినది. బాండుంగ్ సూత్రాల మత్తులో ఉన్నవారంతా ఈ ప్రమాదాన్ని గుర్తించి మెలుకువతో వ్యవహరించడము అవసరం" అని ఆ పత్రిక హెచ్చరించింది.

"టైమ్స్" అనే మరో టైమ్స్ పత్రిక చైనా కమ్యూనిస్టుల రాజ్యవిస్తరణతత్వం భారత దేశానికే పరిమితమయి లేదనీ, యెమెన్, అల్జీరియాలోనూ ఆఫ్రికాలోనిఇతర దేశాలలోను చైనా కార్యకలాపాలు విధ్వంసకరముగా ఉన్నాయనీ వ్రాసింది.

సరిహద్దులలోని యుద్ధరంగ ప్రాంతాలు

తనను తప్ప మరెవరినీ అధికారులు అనుమతించలేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెం 11

నేఫా, లడాఖ్‌లలోని యుద్ధరంగ ప్రాంతాలకు తాను మినహా ఏ కాంగ్రెసు ఎం.పి. గాని యింకవరూ వెళ్ళలేదని అలా ఎవరినీ అనుమతించలేదనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు తెలిపారు.

పార్లమెంటరంగా యుద్ధరంగప్రాంతానికి వెళ్ళడానికి ప్రతిపక్షాలవారికెవ్వరికీ అనుమతి ఇవ్వడం లేదని ఫిర్యాదు చేయగా శ్రీ నెహ్రూ జవాబిస్తూ ఆ ప్రాంతాలలోని సైనికాధికారులు కాంగ్రెసు వాదిని కాని మరెవరిని కాని అనుమతించరనీ తానయినా కాంగ్రెసువాదిగా గాక ప్రధాని హోదాలో ఉన్నాను కాబట్టి ఆ ప్రాంతాలలో పర్యటనకు తీసుకు వెళ్ళారని అన్నారు. అస్సాంకు, తేజ్‌పూర్ వరకూ కూడా ఎవరైనా వెళ్ళవచ్చునని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

భారత యుద్ధఖైదీల అప్పగింత

తేజ్‌పూర్, డిసెం 11

రానున్న మూడు రోజుల్లో చైనా రెడ్‌క్రాస్ సంస్థ తమవద్దగల భారత యుద్ధ ఖైదీలలో 175 మందిని భారత రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించగలదు. ఈగాయపడిన లేక బబ్బుపడిన యుద్ధ ఖైదీలతోపాటు ఒక చైనికుని కన్నా గూడా చైనీయులు అప్పగిస్తారు. ఈ ఖైదీలలో 80 మంది మరియు ఒక కన్నడ దాదాంగ్‌లోంగ్ వద్ద, 78 మంది చాలాంగ్ వద్ద, 17 మంది మాచుకవద్ద అప్పగించబడుతారు.

ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

ఖానాపూర్, డిసెం 11

ఈనెల పాలుగవ తారీకున ఖానాపూర్ టౌన్ మున్సిపలీ ఎన్నికలు ప్రశాంతముగా జరిగినవి. వారిలో గెలుపొందినవారు. మొదటి వాడ నుండి శ్రీ గంగాధరరావు, రెండవ వాడ నుండి శ్రీ ఎర్ర నర్సింహులు, మూడవ వాడనుండి శ్రీ శంకరరావు, నాలుగవ వాడనుండి శ్రీ జబ్బార్ ఖాన్ ఏకగ్రీవముగా ఎన్నికైరి. ఐదవ వాడనుండి శ్రీ వాయిద్ ఖాన్ ఆరవవాడ నుండి శ్రీ బొగ్గు రహీం, ఏడవవాడ నుండి శ్రీ దూలంనర్సయ్య ఎనిమిదవవాడ నుండి శ్రీ కె. బుచ్చన్న, తొమ్మిదవవాడ నుండి శ్రీ గోపాల్ రావు ఏకగ్రీవముగా ఎన్నికైరి. పదవవాడనుండి శ్రీ రామచంద్ రావు పదకొండవ వాడనుండి శ్రీ పత్తార్, శ్రీ సుజాత సెన్ లకు కేవలం 16 ఓట్లుతేడాగా లాటరీ పేయడములో శ్రీ సుజాతసేన్ గెలుపొందినారు ఎనిరెండు కౌన్సిలర్ స్థానాలు నుండి హరిజన వ్యక్తులిద్దరు ఏకగ్రీవముగా వచ్చినారు. డిపాజిట్లు జప్తు అయిన వారిలో మొదటి వాడనుండి శ్రీ గుండెరావు, శ్రీ జగదీశ్వర్, రెండవ వాడనుండి శ్రీ వెంకటేశ్వర్లు మూడవవాడ నుండి శ్రీ వెంకయ్య, శ్రీ ఎల్. రాజనర్సింహులు ఉన్నారు. ఐదవవాడ నుండి ఏడవవాడ వరకు డిపాజిట్లు ఎవ్వరికీపోలేదు. ఎనిమిదవ వాడలో శ్రీ కె. నర్సింగ్ రావు, పదవవాడ నుండి శ్రీ ఎల్. రాజనర్సింహులు పదకొండవ వాడ నుండి శ్రీ వాడ వెంకయ్య డిపాజిట్లు కోల్పోయారు.

అధికవర్షాలవలన ఇద్దరి దుర్మరణం

గతవారములో కురిసిన వర్షాల మూలముగా గత బుధవారం నాడు ఖానాపూర్ నుండి గోదావరి దాటి వాడపల్లి వెళ్ళు ఇద్దరు వ్యక్తులు గోదావరి దాటుతుండగా నదీ ప్రవాహంలో కొట్టుకొనివెళ్ళినారు. అదేరోజు వాడపల్లి అనిపాయలో ఇద్దరు స్త్రీలు గోదావరి నీరు ఎక్కువ కావడం తెలుసుకొని ఆ రోజంతా ఒక ఎత్తయిన ప్రదేశము మీదనుండి తెల్లవారి నీరు క్రిమ్మిన తరువాత తమ నివాసములకు చేరినారు. ఈ ప్రాంతములో తుఫాన్లవల్ల వరి కల్లాలలోని వడ్లు తడిసి చాలావరకు మొలకలు ఉత్పత్తిఅయి చెడిపోయినవి.

\+ \+ \+

ఈనెలరిన చెదిన మలకాయకు చెందిన వ్యక్తి కడెం కట్టపై నుండి క్రింద చేపలుపట్టుటలోయవారిని చూస్తూ కట్ట అవతలిగట్టువైపు సారిగి క్రింద పడ మరణించినారు.

వేలం అమ్మకం

కాచిగూడ మోతిమార్కెట్ క్రాస్ రోడ్‌లో 7 (ఏడు) దుకాణ్ మళ్లీలు మరియు 2 (రెండు) పెద్ద ఇండ్లు నెం. 8-1-178 నుండి 188 వరకు అన్ని సౌకర్యములు గలిగి వెలకు రు. 600/- రాయ సులభముగా వచ్చువట్టివానికి 16-12-62 ఆదివారం ఉ 10-0 గం. తుది వేలంలో అమ్మబడును.

ఆంధ్రప్రదేశ్ అక్షనీర్స్
ఇసామియాబజార్
హైదరాబాద్-(ఆం.ప్ర)

బాంబెమార్బుల్ & టైల్స్ మార్ట్

వ్యాపారస్తులు, కంట్రాక్టర్లు ఈ క్రింది వాటిలో స్టాకిస్టులుగూడ

* మార్బుల్ (తెలుపు అండ్ రంగులవి)
* సాదాన్ రాళ్లు (కఠినమైనవి మరియు మనుపైనవి)
* మొసైక్ అండ్ గ్లేజ్డ్ టైల్,
* రంగుల భస్మములు

5-2-997 నిజాంషాహిరోడ్,
హైదరాబాద్.
Saba.

నేడే చూడండి:
భరణీ వారి:
విప్ర
నారాయణ
శా॥ వాగేశ్వరరావు, శానుమతి, తెలంగి.
దీపక్ మహల్
(హైదరాబాదు)
ఆటలు: 6-00, 9-30. గం॥
—నవయుగ.

శుభకృత్ సం॥ మార్గశిర బ॥ పాడ్యమి
వ 12-55మ్రుగశిర ఉ 9-51
సా వ 5-57 మొ: 7-30 వరకు
(శాలివాహన శకము: 21-9-1884)
12-12-1962 బుధవారము

" ధన మించుకేని ధర్మం
బునఁ బడసినయట్టిదైన
భూవర పాత్రంబున
నిడిన నది మహాఫల
జనకం బగు నంద్రు
వేద సంవేదిజనుల్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12 డిశంబరు 1962
బుధ వారము

స్పష్టమైన ప్రకటన

—(0)—

మొన్న లోకసభలో ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ కావించిన

ప్రసంగము, అదేరోజు లోకసభ దేశరక్షణనుగూర్చి ఆ మోదించిన మరొక తీర్మానము జాగ్రత్తగా గమనించవలసినవి. కమ్యూనిస్టు చైనా దురాక్రమణము యెదుర్కొనుటకు భారత ప్రభుత్వము అనుసరించుచున్న విధానాన్ని. తీసుకొనుచున్న చర్యలను అత్యధిక సంఖ్యా బలముతో ఆమోదించుచు లోకసభలో తీర్మానము చేయబడినది. శ్రీ నెహ్రూ నాయకత్వమున భారతదేశము దేశరక్షణకుజరుపుచున్న నిర్విరామ కృషిలో భారత ప్రజలకు సంపూర్ణమైన విశ్వాస మున్నదని చెప్పుటకు యీ తీర్మానమును ఉదహరించవచ్చును. ఇక శ్రీ నెహ్రూ కావించిన వివరమైనప్రసంగాన్ని జాగ్రత్తగా పరిశీలించినపుడు చాల ముఖ్యమైన విషయాలు కొన్ని మన దృష్టికి రాగలవు. అంతేకాక యిటీవల కొందరు వెలిబుచ్చిన అనుమానాలను, సందేహాలను మరియు కొందరిలో తలయెత్తిన అసంతృప్తిని శ్రీ నెహ్రూ లోకసభ ప్రసంగములోని వివరాలు పూర్తిగా తొలగించి వేయగలవని చెప్పవచ్చును.

కమ్యూనిస్టు చైనాసామ్రాజ్యవాదులకు వ్యతిరేకముగ యావత్ దేశము సమైక్య కృషి జరుపవలసిన తరుణమున కొందరిలో ప్రభుత్వ విభానము యెడ సందేహాలు కలుగుట యెంత మాత్రమును అభిలషణీయము కాదనివేరుగాచెప్పనక్కరలేదు. కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదులుకుట్టతో, మోసముతో బూటకపు యుద్ధవిరమణ ప్రతిపాదనలను ప్రకటించి మన దేశ ప్రజలలో గందరగోళమును సృష్టించుటకు ప్రయత్నించుచున్నారు. కమ్యూనిస్టు చైనా ప్రతిపాదనలను భారత ప్రజలు తమకు ఆమోదయోగ్యమైనవి ఖచ్చితముగా తిరస్కరించి వేసినారు. భారత ప్రజాభిప్రాయానికి, దేశరక్షణ దీక్షకు అనుగుణముగ గడచిన నవంబరు నెల పదునాలుగవ తేదీనాడు పార్లమెంటు ఆమోదించిన తీర్మానము ప్రకారము 1962 సెప్టెంబర్ ఎనిమిదవ తేదీనాటి స్థావరాలకు కమ్యూనిస్టు చైనా కిరాతకులు విరమించు కొన్నప్పుడే భారతదేశము సంప్రదింపులకు కూర్చుండగలదు. అయితే యిటీవల యీ ప్రతిజ్ఞకు భిన్నముగా భారత ప్రభుత్వము కమ్యూనిస్టు చైనా యేవో సంప్రదింపులు, సంభాషణలు జరుపుచున్నట్లు కొందరిలో అనుమానాలు కలిగినవి. బహుశః అస్పష్టమైన కొన్ని ప్రకటనలు, వార్తలు యిట్టి అనుమానాలకు కారణమై యుండవచ్చును. దురాక్రమణ చేసినవాడితో మనము యిచ్చి పుచ్చుకునే పద్ధతిలో వ్యవహరించడము కేవలము హాస్యాస్పదమే కాగలదు. ఇటువంటి వైఖరి భారత ప్రజల ఉద్వేగాన్ని, దృఢసంకల్పాన్ని సన్నగిల్లచేసి నిరుత్సాహాన్ని, నిరీహను కలిగించగల ప్రమాదమున్నది. కాని మొన్న లోకసభలో మన ప్రధాని మనవిధానాన్ని స్పష్టముగా ప్రకటించినారు. ఇక యెట్టి అనుమానాలకు తావులేదు; మిన్ను విరిగి మీదపడినా కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదముతో భారత దేశము రాజీకి రాలేదని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినారు.

1962 సెప్టెంబరు ఎనిమిది నాటి పరిస్థితిని పునరుద్ధరించినప్పుడే భారతదేశము కమ్యూనిస్టు చైనాతో సరిహద్దులను గురించి చర్చించ గలదని శ్రీ నెహ్రూ మరొకమారు విశదము చేసినారు; అంతవరకు యెట్టి చర్చలకును ఆస్కారము లేదని గూడ స్పష్టపరచినారు. కమ్యూనిస్టు చైనా సామ్రాజ్యవాదము ఆసియా అంతటికి, ప్రపంచానికి మహా ప్రమాదకరమని శ్రీ నెహ్రూ చెప్పిన విషయాన్ని కొలంబోలో సమావేశమగుచున్న దేశాలు గమనించుట మంచిది. ఏదియేమైనా, మన ప్రధాని తెలిపినట్లు భారత దేశము చైనా సామ్రాజ్యవాదపు యెత్తులకు తలవొగ్గదు. ఎన్ని త్యాగాలు చేయవలసి వచ్చినా, యెన్ని సంవత్సరాలు సంగ్రామము జరుపవలసివచ్చినా కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదుల తలపొగరు దిగిపోనంతవరకు, భారత పవిత్ర భూభాగమునుండి చైనా కమ్యూనిస్టు ముష్కరులు వెనుకకు వెళ్ళిపోనంతవరకు భారత ప్రజలకు విశ్రాంతి లేదు.

—

కాశ్మీరు చర్చలకు పాక్ ప్రతినిధివర్గం

గొప్ప ఫలితాలు
వెంటనే కుదురవని డీన్‌రస్క్

కరాచీ, డిసెంబర్ 11

పాకిస్తాన్ పరిశ్రమల మంత్రి అల్బీ కరలీ భుటో ఇండియా - పాకిస్తాన్ మంత్రుల స్థాయి సమావేశానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడుగా హాజరవుతాడని తెలుస్తున్నది. ఈ ఇండో-పాక్ చర్చలకు పాకిస్తాన్ ప్రతినిధి వర్గములో యీదిగువ వారు కూడా ఉంటారు:

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనర్ ఆగా హిలాలీ, రక్షణశాఖ కార్యదర్శి వాజీర్ అహ్మద్, విదేశాంగశాఖ ప్రధాన కైరెక్టర్లు ఆగాషాహి, ఎం. ఎం. షఫాఖత్, పాక్ సైనికాధికారి బ్రిగేడియర్ షీర్జాదా, కాశ్మీర్ వ్యవహారాలశాఖకు చెందిన గులాంఇషాక్, డా॥ ఎం. హెచ్. రహమాన్.

రావల్పిండిలో ఈనెల 27న జరిగే యీ చర్చలు మూడు దినాలు సాగుతాయనుకుంటున్నారు. భారత ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడుగా రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఈ చర్చలకుగాను రావల్పిండి వస్తారు.

డీన్‌రస్క్ ప్రకటన

నిన్న అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డీన్‌రస్క్ వాషింగ్‌టన్‌లో ఒక విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఇండియా - పాకిస్తాన్ చర్చలవల్ల కాశ్మీర్ విషయము ఏదో వెంటనే తేలిపోతుందని ఆశలు పెట్టుకోరాదన్నాడు. ఏమైనా ఉభయ దేశాలూ ఆ సమస్యపై పరస్పరము సమాలోచించుకుంటూ ఉండడమే కొంతమంచిదని కూడా ఆతడు తెలిపాడు.

జిల్లాలలో రక్షణ నిధి వసూళ్ళు

హైదరాబాదు, డిసెం 11

హైదరాబాదు జిల్లా మోమిన్ పేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీలాల్ రెడ్డిసమితిగ్రామాలలోరక్షణ నిధినిసేకరించినట్లు తెలియవచ్చినది. 28వేలు నగదుడబ్బుగారువుంగరాలు వసూలు చేశారు. ఈ నెల 7వ తేదీన కొత్లాపూర్ పంచాయతీకిచెందిన వారు వెయ్యి రూపాయలు విలువచేయు రూపాయివోట్ల దండను రాష్ట్రప్రభుత్వ శాఖలు పంచాయతీశాఖ శాఖల మంత్రి దాయం. చెన్నారెడ్డికిసమర్పించారు. సమితి సిబ్బంది సభ్యులు తమ జీతంలో శివ శాతము మొత్తాన్ని రక్షణ నిధికి విరాళం యిచ్చారు. సమితి అధ్యక్షులు శ్రీ లాల్ రెడ్డి యుద్ధముముగిసేవరకు తనకుముట్టే గౌరవ భృతిని పూర్తిగా రక్షణ నిధికి విరాళమివ్వ నిశ్చయించారు. రక్షణ నిధికి సేకరించతలచిన మొత్తం విరాళం సమకూరే వరకు నిధి సేకరణ కార్యక్రమం నిర్విరామముగా సాగించవలసిందిగా ఆయన ప్రకటించారు.

యాప్రాల సభలో నిధి సేకరణ

మేడ్చెల్ సమితి బ్లాక్‌లోని యాప్రాల గ్రామంలో యీ నెల 8న జరిగిన సభలో రక్షణ నిధికి రు. 8719-56 నయాపైసలు నగదు వసూలు అయినది. మేడ్చెల్ సమితి అధ్యక్షులు శ్రీ వెంకట్రామిరెడ్డి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని సభలో యీ క్రింది విరాళాలు నిధికి వసూలయ్యాయి. వాటి వివరాలుయివి: యామజాల గ్రామానికి చెందిన శ్రీయుతులు సీతారామరెడ్డి, నరసింహారెడ్డి వరుసగా రు. 1016లు, రూ. 878లు రక్షణ నిధికి విరాళమిచ్చారు. చేర్యాల్ సర్పంచ్ శ్రీ సీతారామరెడ్డి రూ. 621లు, పోరైపల్లి గ్రామానికి చెందిన శ్రీ మల్లారెడ్డి రూ. 270లు, మొండిపల్లికి చెందిన శ్రీ వెంకటేశం రూ. 100లు నింగాయిపల్లికి చెందిన శ్రీ నరసింహారెడ్డి రూ. 141లు రక్షణ నిధికి సమర్పించారు. ఈ క్రిందివారు రక్షణ నిధికి బంగారం విరాళం యిచ్చారు. శ్రీ వెంకటేశం ప్రదర్శు 25 గ్రాములు బంగారము, శ్రీయుతులు బి. కిష్టారెడ్డి, వై. మల్లేశం (తుంకుంట) వై. చంద్రయ్య డాక్టర్ వి. నారాయణస్వామి తలా ఒక బంగారు వుంగరం రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు.

మంచిర్యాల సిమెంటు కర్మాగారపు సిబ్బందిగత అక్టోబరు నెలలో రక్షణ నిధికి రూ. 4000లు విరాళం యిచ్చారని సంస్థ మేనేజర్ ఒక ప్రకటనచేశారు. రక్షణనిధి సేకరణకు వాలంటీర్లను విని యోగించటం జరిగిందనిఆయన పేర్కొన్నారు. యుద్ధంలోకి వెళ్లగోరు ఉపసంస్థ సిబ్బంది సభ్యులకు తగు సౌకర్యాలు కల్పించుట కెర్పాట్లు జరిగాయన్నారు.

ఆదిలాబాదులో నిధి సేకరణ వివరాలు

ఆదిలాబాదు జిల్లాలో ఇంతవరకు రక్షణ నిధికి రూ. 1,02,769-51 నయాపైసలు నగదు 110 గ్రాముల బంగారము విరాళాల రూపంలో వసూలు చేయబడినదని ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. రామచంద్రన్ ప్రకటించారు. జెల్లంపల్లి కాలరీల కార్మికులు రక్షణ నిధికి ఒకలక్ష రూపాయలు విరాళము యిచ్చినట్లు కాలరీ డిప్యూటీమేనేజర్ ప్రకటించారు కార్మికులు అదనపుపేజలలో పనిచేసి తద్వారా ఆర్జించిపైవిధముగా విరాళమిచ్చినట్లు ఆయన పత్రికటనలో వివరించారు.

తాండూరు మున్సిపల్ కమిటీ నిర్ణయాలు

తాండూరు మున్సిపల్ కమిటీ సభ్యులు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పి. సిద్దప్ప అధ్యక్షతన సమావేశమై సమావేశాలకువచ్చే సిటింగ్ అలవెన్సులను అధ్యక్షులుకిమ్మటే 2 నెలల గౌరవ భృతిని రక్షణ నిధికి విరాళ మివ్వాలన్న తీర్మానాన్ని ఆమోదించారు. కమిటీ సభ్యులు శ్రీయుతులు పర్వతప్పలోర్వార్, టి. బసవప్ప తమకు ముట్టే అలవెన్సులను యుద్ధం ముగిసే వరకు రక్షణ నిధికి విరాళమివ్వ నిశ్చయించారు.

మున్సిపల్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పి. సిద్దప్ప యీ నెల 6వ తేదీ వరకు తమకు ముట్టిన కర్చీయన్ను అలవెన్సు రక్షణ నిధికి విరాళమిచ్చారు. చైనా దురాక్రమణను ఖండిస్తూ దేశ సరిహద్దులలో సాగుతున్న పోరాటంలో మృతి చెందిన భారత సైనికుల మృతికి సంతాపం తెలుపుతూ ప్రతి పాదించబడ్డ తీర్మానాలను మున్సిపల్ కమిటీ సభ్యులు ఆమోదించారు.

చైనా ప్రధాని హర్షం

ఇండియా - పాకిస్తాన్‌లు కాశ్మీర్ సమస్యపై చర్చలు సాగించ బోతున్నందుకు చైనాప్రధాని నిస్సహర్షం వెల్లడించి యీ చర్చలు సత్ఫలితాలనీయాలని ఆశించాడు. పాకిస్తాన్ రాయబారి జనరల్ ఎస్. ఎం. రజా నిన్న పెకింగులో తన గౌరవార్థము ఇచ్చిన విందులో పాల్గొన్న సందర్భముగా చౌ ఎన్ లై పై అభిప్రాయం వెల్లడించాడు. చైనా - పాకిస్తాన్‌లు తమ సరిహద్దుల నిర్ణయాలపై సాగిస్తున్న చర్చలుకూడా వేగవంతముగా సఫలము కాగలకన్నాడు కూడా.

సరిహద్దుల్లో చైనా గూఢచారులున్నారు

కమ్యూనిస్టుల 'విముక్తి' ప్రచారం కూడా సాగుతున్నదని జనరల్ కరియప్ప హెచ్చరిక

తేజ్‌పూర్, డిసెం 11

"చైనా ఇండియాసరిహద్దు యుద్ధములో భారతసైనికులు ప్రథమ అవజయాలకు గురైనారంటే చైనావారు వెల్లువలాగా వచ్చి ఒక్కసారి మీద పడడం, మోసగింపు పద్ధతులను అనుసరించడం వల్లనే కాని వేరుకాదు. మనసేనల ధైర్యోత్సాహాలు అనుపమానముగా ఉన్నాయి" అని సరిహద్దు స్థావరాల్లో పర్యటించి అక్కడి సేనల్ని, అధికారుల్ని కలిసిన మాజీ సర్వసేనాని జనరల్ కరియప్ప నిన్న విలేకరులతో అన్నారు.

పేలా, బోండిలాల నుండి తిరిగి వచ్చిన సైనికుల్ని జనరల్ కరియప్ప కలిశారు. సరిహద్దుప్రదేశాల్లో చైనావారు తమ గూఢచారుల్ని పెట్టారని ఆయన పేర్కొన్నారు. మన సైనికుల ధయిర్యం స్థయిర్యం చాలా ప్రశంసనీయమయినవి ప్రథమ పరాజయాలెదురైనప్పటికీ మన సేనలు తిరిగి వెనుకకు వెళ్ళి చైనావారితో పోరాడి వారిని భారత భూభాగంనుండి తరిమివేయాలని ఉవ్విళ్ళూరుతున్నాయని జనరల్ కరియప్ప తెలిపారు.

ఇండియా పోరాడవలసింది విచక్షణా జ్ఞాన శూన్యమైన, శక్తిమతమయిన శత్రురాజ్యముతో. కాబట్టి మనరక్షణ ఏర్పాట్లను ఏమాత్రం సడలించే వీలులేదు. సైనికులకు నవీన మారణాయుధాలన్ని అందజేయాలి. చైనావారు ఏ సమయములో ఎక్కడ దమి దేస్తారో ఎవరూ ఊహించజాలరు కాబట్టి యుద్ధవిరమణ సంభవించిందికదా అని ప్రయత్నాలు సడలించరాదని జనరల్ కరియప్ప ప్రకటించాడు.

తాను పదోన్నతిపై కనుక శేవలము యుద్ధరంగంలో నిలిచి పోరాడజాలననీకాని దేశరక్షణకైయధాశక్తి కృషి చేయడానికి సంసిద్ధంగా ఉన్నానని జనరల్ కరియప్ప తెలిపాడు.

కమ్యూనిస్టుల పాంథిక వ్యతిరేక కార్యకలాపాలపట్ల జాగ్రత్తపడాలనీ, కమ్యూనిస్టులు ఇంకా దేశస్థులలో చైనావిముక్తి సేనలు వస్తాయనీ స్వర్గం తప్పాయనీ సరిహద్దులలోని ప్రజలు ముఖ్యంగా చెబుతూ రహస్య ప్రచారము చేస్తున్నారనీ జనరల్ కరియప్ప హెచ్చరించారు.

చైనాతో పాకిస్తాన్ చేతులుకలుపజూస్తున్నందుకు ప్రజలేమి కంగవడవక్కరలదనీ యీ పొరబాటు చేయకుండా పాకిస్తాన్‌ను మనం నిరోధించాలనీ జనరల్ కరియప్ప అన్నారు.

నేఫా కోర్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మానిక్‌షాతో కలం ఛాలవం చేసి ఆయన కర్తవ్యనిర్వహణలో విజయం చేకూరాలని జనరల్ కరియప్ప ఆశించారు.

గద్వాల సభలో నిధి సేకరణ

రక్షణ కమిటీ ఆధ్వర్యాన గద్వాల ఆర్ట్సు సైన్సు కాలేజీలో యిటీవల జరిగిన సభకు స్థానిక సమితి అధ్యక్షులు శ్రీ డి. కె. సత్యారెడ్డి అధ్యక్షత వహించారు. కాలేజి విద్యార్థులసిబ్బంది సంయుక్తంగా రక్షణ నిధికి సమర్పించిన రూ. 5 వందలు విరాళాన్ని సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ సూర్యనారాయణ మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ దత్తగిరి ఖురేషికి అందజేశారు. జాతీయ గీతాలాపనతో సభముగిసింది.

కొంపల్లి గ్రామంలో రక్షణనిధి వసూళ్ళు

మునుగోడ్ సమితి రక్షణ కమిటీ ఆధ్వర్యాన కొంపల్లి గ్రామంలో యీ నెల 4వ జరిగిన సభలో రక్షణ నిధికి వెయ్యి రూపాయల విరాళం వసూలైనది. సభలో ఒక పూల హారం వేలం వేయగా అది రూ. 25 లకు అమ్ముడుపోయింది. సభకు 10 వేల మంది హాజరైనారు.

వాగార్జున సాగర్ డివిజనల్ అకౌంటెంట్ల నిర్ణయం

రాష్ట్ర డివిజనల్ అకౌంటెంట్ల సంఘానికి చెందిన వాగార్జునసాగర్ శాఖ సభ్యులు యీ నెల 2న సమావేశమై యుద్ధం ముగిసే వరకు జాతీయరక్షణ నిధికి ఒక రోజు జీతమును విరాళమివ్వ నిశ్చయించారు. దేశంలో యేర్పడ్డ అవాంతర పరిస్థితుల దృష్ట్యా వచ్చే నెలలో హైదరాబాదులో జరుగవలసివున్న సంఘ వార్షిక సర్వసభ్య సమావేశమును వాయిదావేయుటకు నిశ్చయించారు.

సీతారాంపట్నంలో ధాన్యం విరాళం

పాల్వంచకు సమీపంలోవున్న సీతారాంపట్నం గ్రామస్తులు రక్షణ నిధికి 14 బస్తాల ధాన్యం విరాళమిచ్చారు. ఈ ధాన్యమును అమ్మగా వచ్చినరు. 8 వందలు మొత్తము రక్షణ నిధికి కమిటీకి అందినది.

ఖూనీ విప్లవం వివరాలు

ఉత్తరబోర్నియో, సారవాక్‌లు బలపరచడం లేదని సాండీస్

లండన్, డిసెంబర్ 11

ఖూనీ విప్లవ వాయకులు ఖూనీ సుల్తాన్‌ను అపహరించుకొని పోవాలని ఉత్తర బోర్నియో, సారవాక్‌లలోని రాజకీయ ప్రముఖుల్ని హత్య చేయాలని ఉద్దేశాలతో వ్యవహరిస్తున్నట్లు నిన్న బ్రిటిష్ కామన్స్‌సభలో కామన్ వెల్త్ కార్యదర్శి డంకన్ సాండీస్ తెలిపాడు.

ఉత్తర బోర్నియో, సారవాక్‌లలోని రాజకీయ నాయకులు ఖూనీవిప్లవాన్ని బలపరచడము లేదనీ ఖూనీ రక్షణ్ పార్టీ నాయకుడు షేక్ అహమ్మద్ మూడు ప్రాంతాలపై ప్రధానిగా తానే యేర్పాటు చేసినట్లున్న వదంతిని సుల్తాన్ ఖండించాడనీ కూడా డంకన్ సాండీస్ తెలిపాడు.

వార్ కలి మాంటన్ నేవల్ ఆర్మీ అను పేరుతో రహస్యంగా వ్యవహరిస్తున్న ఒక సంస్థ యీ విప్లవాన్ని ప్రోత్సహించినట్లు దీనికి ఖూనీ సులయమన్ నుండి బలంఉన్నట్లు సాండీస్ కామన్స్ సభలో ప్రకటించాడు.

ఖూనీ విప్లవాన్ని యెదుర్కొనేందుకు అదనపు సేనలు పంపబడుతున్నట్లు కూడా ఆయన తెల్పాడు. మలయా ప్రభుత్వం కొన్ని సేనల్ని పంపడానికి సంసిద్ధత తెలిపిందట ఖూనీపట్టణంలో పరిస్థితి అదుపులోఉందని పేరియావద్ద గల నూనె గనుల ప్రాంతము ఇంకా స్వాధీనము కాలేదని నిన్నటి సాండీస్ ప్రకటనలో ఉంది.

బోర్నియో సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి తక్షణము సాయపడాల్సిందిగాప్రధాని నెహ్రూకు అమెరికా అధ్యక్షుడు కెనెడీకి యితర ప్రభుత్వాధినేతలకు ఖూనీ విప్లవ ప్రధాని అహమ్మద్ ఒక విజ్ఞప్తి చేశారని కూడా మనిలాను రేడియో వార్త చెప్పింది. జపాన్ ప్రధాని హాయాటోఇకెడా, ఆస్ట్రేలియా ప్రధాని సుహ్మాడ్ కెన్ వెల్లాకు, ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నోకు, తుంకుప్పుఅబ్దుల్ రహమాన్ అజెల్ వాసర్‌కు కూడా ఖూనీవిప్లవ ప్రధాని లేఖలు వ్రాశాడు.

ఆదాయంలో 10శాతం రక్షణనిధికివ్వండి

పెద్దపల్లి సభలో రాష్ట్ర మంత్రి శ్రీ పి.వి. విజ్ఞప్తి

కరీంనగర్, డిసెం 11

పెద్దపల్లిలోగత ఆదివారము జాతు జరిగిన రక్షణనిధిసేకరణసభలో రాష్ట్ర మంత్రి శ్రీ పి.వి.నరసింహారావు ప్రసంగిస్తూ ప్రతివ్యక్తి తన ఆదాయములో 10 శాతమును రక్షణ నిధికి విరాళము యిచ్చి ప్రభుత్వంచేస్తున్న యుద్ధకృషికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన యీ ప్రతిపాదనను ప్రజలందరూ ఆమోదించి దీంచారని ఆయనతెల్పారు కరీంనగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ విజయ రంగారావు సభకు అధ్యక్షత వహించారు.

సభ ప్రారంభంలో రాష్ట్ర మంత్రి శ్రీ పి.వి.కి ఘనస్వాగతమివ్వబడినది. శ్రీయుతులు యం. రామలింగారెడ్డి, తన్న మల్లారెడ్డి, బుత్తి రాజారాం ఎం.ఎల్.ఏ, శ్రీ బి.వి. చలపతిరావు (కాలేజి ప్రిన్సిపాల్) శ్రీయుతులు అమర్‌చంద్, ఆంజనేయులు, కిషన్ రావు, కొండలరెడ్డి ప్రభృతులుసభలో ప్రసంగించారు.

ఐక్య అరబ్ రిపబ్లిక్ రాజీ ప్రతిపాదన

బర్మా అధిపతి నీవిన్ ప్రాతికూల్యం

కొలంబో, డిసెం 11

కొలంబో రాజ్యాల సమావేశములో ఒక రాజీ ప్రతిపాదనను ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రవేశపెట్టినట్లు లాటిన్ వర్గాలద్వారా తెలిసింది. అయితే యీ ప్రతిపాదనలోని అంశాలు గాని ఆ ప్రతిపాదనను గురించిన స్పష్టీకరణ గాని తెలియరాలేదు.

ఈ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదనను బర్మాఅధిపతి నీవిన్ వ్యతిరేకించాడని కూడా తెలుస్తున్నది.

జనరల్ నీవిన్ నేడే కొలంబో నుండి వెళ్ళిపోతున్నాడు.

చైనా-ఇండియా సరిహద్దు వివాదం విషయమయి చైనా దృక్పథాన్ని తెలియజెప్పేందుకు పాల్గుదివాల ప్రతినిధి కెయిరో చేరిన చైనా డిప్యూటీ విదేశాంగ మంత్రి జనరల్ హువాంగ్ చెన్ తన ప్రతినిధివర్గంతో నిన్న మా వారాణాధాని ఆగ్రాకు వెళ్ళాడని కూడా తెలిసింది.

అవాంతరపరిస్థితిలో మద్యనిషేధంవద్దు

116 మంది కాంగ్రెసు శాసన సభ్యుల సంతకాలతో మెమోరాండం సిద్ధం

హైదరాబాద్, డిసెంబర్ 11

దేశంలో అవాంతర పరిస్థితి ఉన్నంతకాలమూ మద్యనిషేధాన్ని తొలగించ వలసిందిగా కోరుతూ నేడు 116 మంది కాంగ్రెసు శాసన సభ్యులు ఒక మెమోరాండంమీద సంతకాలు చేశారు.

మొత్తం 118 కాంగ్రెసు శాసన సభ్యులలో దీనిపై సంతకాలు చేయని వారు మంత్రులు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్లర్‌లు. అర్హులు కాంగ్రెసు మహిళా శాసనసభ్యులుకూడా మెమోరాండ మీద సంతకాలు ఉంచలేదు.

ఈ మెమోరాండం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మర్యాదపూర్వకముగా అందజేయబడుతుందని యీ మెమోరాండంపై సంతకాలు చేసినవారికరవుగ శ్రీ వి. రామస్వామి రెడ్డి విలేకరులకు చెప్పారు

మద్యనిషేధం యెత్తివేస్తే వచ్చే అధికాదాయాన్ని దేశ రక్షణకు వినియోగించవచ్చునని ఆయన ప్రస్తావించారు.

డెమోక్రాటిక్ ఫ్రంటు తీర్మానం

శాసన సభలోని యువైకెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ సభ్యులు శ్రీ కె. వి. నారాయణరెడ్డి అధ్యక్షతన సమావేశము ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేయాలని తీర్మానించారు. అత్యయిక పరిస్థితిలో రాజ్యాంగములోని కొన్ని ముఖ్యమైన భాగాలనే తాత్కాలికంగా రద్దు పరచినపుడు మద్యనిషేధాన్ని గూడ తాత్కాలికంగా రద్దు పరచి ఆదాయాన్ని పెంచుకొనుటలో తప్పేమీలేదన్నారు.

—....

విద్యార్థి స్మారకార్థం హైస్కూలులో గది నిర్మాణం

తండ్రి నిరాశం

[స్వ వి.]

ఖమ్మం, డిసెం 11

ఖమ్మం మల్టిపర్పస్ హైస్కూలులో విద్యాభ్యాసంచేస్తూ మృతి పొందిన పాండురంగారావు జ్ఞాపకార్థం అతని తండ్రి స్థానిక కర్తకులయిన శ్రీ రాయపూడి సత్యనారాయణయ్య హైస్కూలులో ఒక గదిని నూతనముగా నిర్మించి యిచ్చుటకు విరాళం ప్రకటించారు. గదికి అయ్యే మొత్తం ఖర్చును వీరు భరించగలరు. గదిని నిర్మాణానికి జిల్లాకలెక్టరు శ్రీ యం. రామస్వామి రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. తాత శ్రీ రామకృష్ణయ్య సమావేశ కర్తకులు శ్రీ కొండమల్లతంద్రశేఖరంగుప్త, కలెక్టరుకు పరిచయం చేశారు.

...——

రంగూన్ యూనివర్సిటీ విద్యార్థుల ప్రదర్శనలు

రంగూన్, డిసెం 11

నిన్న రంగూన్ యూనివర్సిటీ ప్రాంతంలో 800 మంది విద్యార్థులు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ ప్రదర్శనలు జరిపి పోలీసులపైనా కర్రలతోనైన రాళ్ళు రువ్వారు.

గతకొన్ని రోజుల్లోను యిలాంటి ప్రదర్శనలు రంగూన్‌లో జరుగడము ఇది రెండోసారి పోలీసులుకలాలకి వచ్చి ప్రదర్శకుల్ని అదుపులోఉంచారు.

నోపల్-రీడింగ్ క్లబ్బుల ఫెడరేషన్ ఏర్పాటు కావాలని హాస్టల్ నివాసులు సడలించ బడాలని విద్యార్థులు కోరుతున్నారు.

లోకసభ సమావేశం వాయిదా: ముగింపు కాదని స్పీకర్ వివరణ

ఉత్పత్తి పెంపుదలకు సర్వతోముఖ కృషి

శ్రీమన్ భాయ్‌షా,

(అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి)

అత్యవసర పరిస్థితి ఇంకా కొంతకాలం కొనసాగితే రక్షణావసరాలకు గాను వస్తువుల దిగుమతులు బాగా పెరిగి పోతాయి. వాటికయ్యే ఖర్చుమేర ఎగుమతుల మూలముగా వచ్చే సొమ్ముతో భరించాలి ఈ దృష్ట్యా ఇప్పటి కంటె కూడా ఎక్కువగా మన ఎగుమతులను ఇతోధికం చెయ్యవలసిన అవసరం ఎంతో ఉన్నది, ఇది మన రోజువారీ అవసరాలు తగ్గించుకొని కొన్ని త్యాగాలు చేసైనా వాడకం తగ్గిస్తే తప్ప సాధ్యపడదు. అందువల్ల ఒకవంక ఉత్పత్తి పెంపొందింప వలసిఉండగా మరొక వంక దేశంలో వినియోగం తగ్గించవలసి ఉంటుంది. దయాదాక్షిణ్యాలు లేని శత్రువు దురాక్రమణ జరుపుతున్నాడు దురాక్రమణదారులను ప్రతిఘటించి స్వాతంత్ర్యాన్ని రక్షించు కోవడానికి పోరాడుతున్న సమయంలో మన ఇతర ఆలోచనలు పెట్టుకోవడానికి వీలుపడదు. రక్షణావసరాలను తీర్చడం, ఎగుమతులను పెంపొందించడం ఇవి రెండూ ఇరుగూరుగా అత్యవసరంగా చేయవలసిన పనులు. ఇటు మనపురోభివృద్ధికి అటు శత్రువును జయించటకు గెంటివేయడానికి మనం జరుపుతున్న పోరాటంలో విజయం సాధించడానికి ఇదొక్కటే సరియైన మార్గం,

గత ప్రపంచ సంగ్రామ సమయంలో బ్రిటన్ యుద్ధ కృషికి అయ్యే ఖర్చు భరించడానికి గాను తమకు విదేశాలలోగల పెట్టుబడులలో ఎక్కువ భాగం లిక్విడేటు చేయవలసి వచ్చింది. వాగా సమయంలో తమ ఎగుమతులను పెంపొందించింది. మనం అంత భాగ్యవంతులం కాదు కనుక మన అవసరాలను. మన వాడకంతగ్గించుకొని, మనం మనముందు తరాల జనం స్వతంత్ర జాతిగా మన గలగడానికిగాను ఎగుమతులను ఎక్కువ చెయ్యాలి.

యుద్ధానికి అవసరమయ్యే వనరులు అంగబలం కానీండి, అర్థబలం, వస్తు సమృద్ధి కానీండి ఏమైనప్పటికీ ఇవన్నీ ప్రజల త్యాగాల ద్వారా మాత్రమే మనకు సమకూడవలసి ఉన్నది. ఈ పోరాటం ఎక్కువకాలం జరిగిన కొద్దీ. ఇది తీవ్రం అయిన కొద్దీ ప్రజలు త్యాగం చెయ్యవలసిన అవసరం ఇంకా ఎక్కువ అవుతుంది. అంతిమ విజయం నిశ్చయంగా మనదే ఇప్పుడు మనం పరిస్థితిని సరిగ్గా అవగాహన చేసుకొని కార్య సాధనకై సమాయత్తం కావలసిఉన్నది,

ఎగుమతులను అధికం చేయవలసిన అవసరం

అటువంటిపొదువు, ఉత్పత్తిని గరిష్ఠ మేరకు పెంపొందింప చేయడం మరో సందర్భంగా కూడా అవసరం. ఈ అత్యవసర పరిస్థితి ఇంకా కొంతకాలం కొనసాగితే రక్షణావసరాలకు గాను వస్తువుల దిగుమతులు బాగా పెరిగి పోతాయి. వాటికయ్యే ఖర్చుమేర ఎగుమతుల మూలముగా వచ్చే సొమ్ముతో భరించాలి ఈ దృష్ట్యా ఇప్పటి కంటె కూడా ఎక్కువగా మన ఎగుమతులను ఇతోధికం చెయ్యవలసిన అవసరం ఎంతో ఉన్నది, ఇది మన రోజువారీ అవసరాలు తగ్గించుకొని కొన్ని త్యాగాలు చేసైనా వాడకం తగ్గిస్తే తప్ప సాధ్యపడదు. అందువల్ల ఒకవంక ఉత్పత్తి పెంపొందింప వలసిఉండగా మరొక వంక దేశంలో వినియోగం తగ్గించవలసి ఉంటుంది. దయాదాక్షిణ్యాలు లేని శత్రువు దురాక్రమణ జరుపుతున్నాడు దురాక్రమణదారులను ప్రతిఘటించి స్వాతంత్ర్యాన్ని రక్షించు కోవడానికి పోరాడుతున్న సమయంలో మన ఇతర ఆలోచనలు పెట్టుకోవడానికి వీలుపడదు. రక్షణావసరాలను తీర్చడం, ఎగుమతులను పెంపొందించడం ఇవి రెండూ ఇరుగూరుగా అత్యవసరంగా చేయవలసిన పనులు. ఇటు మనపురోభివృద్ధికి అటు శత్రువును జయించటకు గెంటివేయడానికి మనం జరుపుతున్న పోరాటంలో విజయం సాధించడానికి ఇదొక్కటే సరియైన మార్గం,

గత ప్రపంచ సంగ్రామ సమయంలో బ్రిటన్ యుద్ధ కృషికి అయ్యే ఖర్చు భరించడానికి గాను తమకు విదేశాలలోగల పెట్టుబడులలో ఎక్కువ భాగం లిక్విడేటు చేయవలసి వచ్చింది. వాగా సమయంలో తమ ఎగుమతులను పెంపొందించింది. మనం అంత భాగ్యవంతులం కాదు కనుక మన అవసరాలను. మన వాడకంతగ్గించుకొని, మనం మనముందు తరాల జనం స్వతంత్ర జాతిగా మన గలగడానికిగాను ఎగుమతులను ఎక్కువ చెయ్యాలి.

యుద్ధానికి అవసరమయ్యే వనరులు అంగబలం కానీండి, అర్థబలం, వస్తు సమృద్ధి కానీండి ఏమైనప్పటికీ ఇవన్నీ ప్రజల త్యాగాల ద్వారా మాత్రమే మనకు సమకూడవలసి ఉన్నది. ఈ పోరాటం ఎక్కువకాలం జరిగిన కొద్దీ. ఇది తీవ్రం అయిన కొద్దీ ప్రజలు త్యాగం చెయ్యవలసిన అవసరం ఇంకా ఎక్కువ అవుతుంది. అంతిమ విజయం నిశ్చయంగా మనదే ఇప్పుడు మనం పరిస్థితిని సరిగ్గా అవగాహన చేసుకొని కార్య సాధనకై సమాయత్తం కావలసిఉన్నది,

మొత్తం జాతికే ఇది పరీక్షా సమయం

అత్యవసర సరుకులు తగినంతగా సరఫరా అయ్యేలా చూడడానికి, ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా తీసుకొని సంఘ వ్యతిరేక శక్తులేవీ తలయెత్తకుండా చూడడానికి అన్ని విధాలా కృషి జరిగింది, ఎక్కువ మంది ప్రజలు వాడే ఈ రకం గుడ్డ ఉత్పత్తి పెంచి, అందమైన, పన్నులబట్టల ఉత్పత్తి తగ్గించాలని నిర్ణయించబడింది. ప్రతి ధర పెరగకుండా కావలసిన జాగ్రత్త వహించబడింది. సరసమైన ధరలకు విక్రయం జరిపే పోలులు, వాడకం కార్డ స్టోర్సుల ద్వారా నిర్ణీతమైన ధరలకు వస్త్రాల పంపిణీ నిర్వహించబడుతుంది. ధరల స్థిరీకరణకు వాటిని క్రమబద్ధం చేయడానికి వీలుగా సహకార సంఘాలకు, సహకార మార్కెటింగ్ సంస్థలకు ప్రోత్సాహం కల్పించబడుతోంది. తమ దగ్గర నుంచి ఎక్కువ ధర వసూలు చెయ్యడం లేదని వాడకందార్లకు విశ్వాసం కలిగేందుకుగాను ధరల పట్టీ—ధరల వివరణ బోర్డుల మీద వ్రాసి బయట ఉంచవలసిందని కోరడమైంది

ఈ చర్యల విజయం కొంతవరకు యుద్ధానికి అవసరమయ్యే వస్తువులు ప్రజలు తమంతట తాముగా కొనడం మానివేయడం పై ఆధార పడిఉంది. యుద్ధావసరాలు అనేకంగా ఉంటాయి. అందువల్ల ధరల స్థిరీకరణ ప్రజల త్యాగనిరతి. పొదుపుపై నా ఆధారపడి ఉంటుంది. ఇది ప్రజలకు పరీక్ష వంటిది. ఈ విజయం సాధించాలంటే మనం పూర్వంలా వాడు కోవడానికి వీలు పడదు. తక్కువ సరుకుతో సర్దుకోవాలి. ఇప్పుడు రక్షణావసరాలకు ఉపయుక్తమయ్యే వస్తువులు లేకుండా కూడా గడుపుకోవాలి. ప్రజల పొదుపుపైనే ధరలను క్రమబద్ధంచేసే విధానం యొక్క విజయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితికి. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ప్రజలు పొదుపు అలవరచుకోగలరని నాకు దృఢ విశ్వాసం ఉన్నది.

ప్రస్తుతాంశం:-

విదేశాలతో మన లావాదేవీలు

దేశరక్షణ కృషికి పొదుపుద్వారా దోహదం

యుద్ధపురోజులు కానివ్వండి, మిగతా సమయం కానివ్వండి. దేశంలో మన ఉత్పత్తిచేసుకోని అనేక సరుకులు మనకు అవసరమవుతాయ్. వాటిని విదేశాలనించి దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. 1961 62లో అంటే ప్రస్తుతపు ఆర్థిక సంవత్సరంలో మనం మొత్తం 978కోట్ల రూపాయల విలువగల సరుకులను దిగుమతి చేసుకున్నాము. ఈదిగుమతి చేసుకునే సరుకులకి ధరను బంగారం రూపేణానో, అయాదేశాలు ఇష్టపడే ద్రవ్యం రూపేణానో చెల్లించవలసి ఉంటుంది. దీనినే విదేశ ద్రవ్య మారకం అంటాము మనం దేశంలో ఉత్పత్తిచేసే సరుకులలో ఇక్కడ మన వాడకానికి పోను మిగిలినవాటిని ఎగుమతిచేయడం ద్వారా ఈవిదేశ ద్రవ్య మారకాన్ని సంపాదించడానికి ముఖ్యంగా వీలున్నది. క్రిందటి ఏడు మొత్తం 668కోట్ల రూపాయల విలువగల సరుకులను మనదేశం నుంచి విదేశాలకు ఎగుమతిచేశాము. అంటే మన దిగుమతుల ఖరీదుకంటె మనం ఎగుమతిచేసిన సరుకుల ఖరీదు 310కోట్ల రూపాయలు తక్కువ అన్నమాట.

ఇంతేకాదు. విదేశాలవారు మనకు చేసే ఇతర విధాలయిన సహాయానికి సేవకీకూడా మనం డబ్బు చెల్లించవలసి వస్తుంది. ఉదాహరణకి మన సరుకులనూ జనాన్నీ చేరవేసినందుకై విదేశీ నౌకాయాన సంస్థలకీ, విమాన యాన సంస్థలకీ సొమ్ము చెల్లించవలసి వస్తుంది. విదేశీ బీమా కంపెనీలవల్లా, బ్యాంకులవల్లా మనంపొందే సహాయ సహకారాలకు కూడా డబ్బు చెల్లించవలసిఉంటుంది. ఇక్కడ మనదేశంలో పెట్టుబడి పెట్టిన సొమ్ముమీద విదేశాల వారికి వడ్డీనీ, డివిడెండ్లనూ కూడా మనం చెల్లించవలసివస్తుంది. ఇవన్నీ కలుపుకుంటే ఆయేటికాయేడు విపరీతంగా పెరిగిపోతూంటాయి. ఇలాంటి లావాదేవీలకిగాను మనకి విదేశాల వారిచ్చే మొత్తాలకంటె మనం వారికి చెల్లించవలసిన మొత్తాలే ఇటీవల కూడా బాగా పెరిగిపోతున్నాయ్.

క్రిందటి ఏడు ఈరంగం లావాదేవీల విషయంలో మనకి విదేశాలనుంచి లభించినదానికంటె పన్నెండు కోట్ల రూపాయలు ఎక్కువగా మనం ఖర్చు పెట్టవలసి వచ్చింది. ఇలాంటి చెల్లింపులన్నీ కలిపి నిరుడుమనం 328కోట్ల రూపాయలదాకా భరించవలసిన అగత్యం ఏర్పడింది. ఇటు దిగుమతులకి మనం చెల్లించేదీ, అటు ఎగుమతులకు మనకు లభించేదీ సరిపుచ్చుకోవాలి అంటే నిరుడు మనం ఎగుమతి చేసిన సరుకులే దాదాపు సగం మళ్ళీ ఎగుమతి చేయవలసి ఉంటుందన్నమాట. మరి ఇలాంటప్పుడు ఏం జరుగుతుంది అంటే ఎగుమతులకు మించిన దిగుమతులు ఉన్నప్పుడు వాటికి విదేశీ ద్రవ్యపు నిలవలలోనించి సొమ్ముతీసి వాడవలసి వస్తుంది. ఈనిలవలంటే ఏమిటి-బంగారం, మిగతా దేశాల వారు ఇష్టపడి తీసుకునే రకాల ద్రవ్యమూ అన్నమాట.

రెండవ పంచవర్ష ప్రణాళిక మొదలయ్యే సమయానికి మనకు ఏడువందల కోట్లరూపాయల పైచిలుకు విలువచేసే స్టెర్లింగ్ నిలువలు ఉన్నాయ్. కాని, ఆప్రణాళిక కాలం అయిదు సంవత్సరాలలోనూ ఈనిలవలలో పెద్దభాగం హరించిపోయినాయి. ఇది ఇలాఉండగా విదేశాల నుంచి ప్రపంచ బ్యాంకునుంచీ అంతకంతకు ఎక్కువగా సహాయం మన దేశానికి వచ్చి చేరుతూ ఉన్నది. నిరుడు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి మనకు 58కోట్ల రూపాయలు నికరంగా లభించినయ్. ఇదికాక మన నిలవలలో నించి ఆరుకోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసివచ్చింది. మిగిలిన దానిని విదేశాలవారిచ్చే ధనసహాయం ద్వారా సమకూర్చుకోవలసి వచ్చింది.

ఇక ఈదేడాది మన దిగుమతులు నిరుటికంటె ఎక్కువగానే ఉన్నాయ్ ఎగుమతి సంగతి చూద్దామా అంటే అదీ అంతంత మాత్రంగానే ఉంది. దీనికి తోడు మనం ప్రధానంగా ఎగుమతి చేస్తూ ఉండే సరుకుల ధరవరలు ప్రపంచం మొత్తంమీద పడిపోతున్నయ్. ఇదిఅంతా ఇలాఉండగా మన దేశంలో వారుపెట్టిన పెట్టుబడుల మీద వడ్డీలుగానూ డివిడెండ్లుగానూ మనం విదేశాలవారికి చెల్లించవలసిన మొత్తాలూ, పారితోషికాలూ కూలీలు చెల్లింపులూ అన్నీకలిసి ఆయేటికాయేడు తలమునిగి భారీ ప్రమాణం అయిపోతూ ఉన్నాయ్. దేశరక్షణ కోసం అదనముగా సరుకులను మనం దిగుమతి చేసుకోవడమూ అంటే పరిస్థితి మరింత గడ్డుగా ఎయారవుతుందన్నమాట. సాధారణంగా ఎగుమతి చేయడానికి అనువయిన సరుకులను రక్షణ కార్యక్రమాల నిమిత్తం మనం దేశంలోనే మామూలుకంటె ఎక్కువగా వాడుకోడానికి పూనుకోవడం మూలముగా మన ఎగుమతులు కూడా దెబ్బతినే ప్రమాదం ఉన్నది.

పరిస్థితులన్నీ ఈవిధంగా ఉన్నప్పుడు మనంపరిష్కరించవలసిన ప్రశ్న ఏమిటి అంటే-ప్రస్తుతపు అత్యవసర పరిస్థితిలో దేశ పౌరులలో ప్రతివారూ మనదేశం విదేశాలకు చెల్లించవలసిన మొత్తాలను మనం గడించే సొమ్ముతో సరిపుచ్చుకునేట్లు చేయడం, అందుకు దోహదం చేయడం ఎలాగ అని, అసలు మూలానికి వెళ్ళి ఆలోచిస్తే విదేశీ ద్రవ్య మారకం సమస్యలంటే మన పొదుపు సమస్య అన్నమాటే అని బోధపడుతుంది.

మనంవిరివిగా ఉత్పత్తిచేసి మితంగా సరుకులను వాడుకున్నట్లయితే దిగుమతులను తగ్గించడానికి, ఎగుమతులను పెంచడానికి తోడ్పడిన వారమవుతాము. రైతు దురాక్రమణదారులు యావన్మందినీ మన భూభాగం మీదినించి తరిమికొట్టే వరకూ ప్రజలలో ఎవరూ కూడా బంగారాన్ని కొనకూడదు అంటేకాదు, విదేశీవర్యటనలు మానుకోవాలి. విదేశాలకు డబ్బు పంపడం విరమించుకోవాలి. ఇలా చేసినట్లయితే ఆయాదేశాల ద్రవ్యరూపంలో మనఖర్చుమీ తగ్గించిన వారమవుతాము మనప్రజలు.

(ఆకాశవాణి వార్తా విభాగం సౌజన్యంతో.)

ఆహార ధాన్యాల సరసమైన దరలకు అందచేయాలి

కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ సూచన

న్యూఢిల్లీ, డిసెం 11

దళారుల లాభాలను తగ్గించి ఆహారధాన్యాలను సరసమైన ధరలకు వాడకం దార్లకు చాలినంతగా సరఫరా అయ్యేట్టు చూడటం అవసరమనీ, కాని రైతులకు నష్టం కలిగించి వాడకం దారు శ్రేయస్సును చూపాడాలన్న వాదాన్ని తాను ఆమోదించజాలనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్: కె. పాటిల్ ఇక్కడపార్లమెంటు సభ్యుల ఇషాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో పాల్గొంటూస్పష్టంచేశారు.

వ్యవసాయం లాభసాటిగా ఉండుందని రైతుకు గట్టిబాటీ అభిస్తేనే తప్ప వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించడం సాధ్యం కాదనీ, అందువల్ల రైతాంగం శ్రేయస్సును వీలైనంతగా కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందనీ శ్రీ పాటిల్ అన్నారు. ఆహార ధాన్యాలకుకనిష్ఠధరలు నిర్ణయించేటట్లు చూడడం ఈ చర్యలలో ఒక భాగమనీ చిత్తుపాలే ముందుగానే రైతులకు తన పలసాయానికి అభిచే కనీసధరలను తెలియజేయడం జరుగుతుందనీ అన్నారు. గోధుమలకు ఇది వరకే ఒక కనీసధర నిర్ణయించబడి ఉందనీ, బియ్యం విషయంలో కూడా ఇలాంటి పథకం ఇప్పుడు అమలు జరుగుతుందనీ శ్రీ పాటిల్ చెప్పారు. ధాన్యపే రణ ధరలు నిర్ణయించబడి ఉన్నచోట 1962—63వ సంవత్సరాలకు బియ్యానికి అదే కనిష్ట ధరలుగా ఉంటాయనీ, ఆయా ప్రాంతాలనుబట్టి బియ్యం రకాలనుబట్టి. ధరలు మారుతుంది. 14.50 నుంచి రు 18 లేదా అంతకు కొంచెం పై దాకా ఉన్నాయనీ అన్నారు. జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ యేడు ఇంకా ఎక్కువగా ధాన్యాన్ని సేకరించగలందులకై రిరుటికంటె కొంచెం ఎక్కువ ధరే నిర్ణయించవలసినదని చెప్పేయేడు కనీస ధరలను పెంచడానికి సర్వశక్తులా ప్రయత్నించగలమనీ ఆయన హామీ యిచ్చారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలోవ్యవసాయానికి ఇది వరకటి కంటే కూడా ఎక్కువ ప్రాధాన్యం ఏర్పడిందనీ, ఉత్పత్తి ఎక్కువచేసే ఆధాయం పెంచగలందులకై రైతు ఆధునిక వ్యవసాయ విధానాలన్నింటినీ అవలంబించేట్టు చూడాలనీ, వ్యవసాయంశాస్త్రీయంగా ఒక కట్టుదిట్టమైన పరిశ్రమగా సాగేట్టు చూడవలసిన తరుణం వచ్చిందనీ అన్నారు.

ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ బి. ఆర్. సేన్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఖాద్య దేశంలో ఉత్పత్తిచారు శ్రేయస్సుకా పాడాలన్న ఉత్సుకత తగినంతగా కనిపించడం లేదని, ఈ విషయంలో శ్రద్ధ చూపనంతకాలం వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం సాధ్యం కాదనీ అన్నారు. కనిష్టధరలను నిర్ణయించడానికి భారత ప్రభుత్వం రూపొందించిన పథకం వ్యవసాయాభివృద్ధికి చాలా తోడ్పడుతుందనీ, ఇతర దేశాలకంటె వ్యవసాయోత్పత్తిలో ఇండియా ఎంతో వెనకబడి ఉన్నందున వలసాయాన్ని వీలైనంత పెంచటానికి జరూరుగా చర్యలు తీసుకోవాలనీ శ్రీ సేన్ అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో జీవన ప్రమాణాన్ని మెరుగు పరచడానికి ఆహార వ్యవసాయ సంస్థ నిర్వహిస్తున్న కృషిని వివరించి, ప్రపంచంలో జనాభా శరవేగంతో పెరిగిపోతూ ఉండడంవల్ల ఈ సంస్థ వహించవలసి ఉన్న పాత్రకు మరింత ప్రాధాన్యతేర్పడిందని అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకూ, అభివృద్ధి చెందియున్న దేశాలకూ మధ్య ఆదాయాలలో వ్యత్యాసం ఇంకా అధికంగానే ఉందనీ, నిత్యానికి అది పెరుగుతోందని కూడా చెప్పవచ్చునని అన్నారు. ప్రస్తుతం ముఖ్యంగా అమెరికా వంటి దేశాలలో తలసరి సాలుసరి ఆదాయం 1500 వందలనుంచి 2 వేల డాలర్లదాకా ఉంటే ఇండియాలో అది సుమారు 100 డాలర్లు మాత్రమే ఉందనీ ప్రపంచబ్యాంకు లెక్కలు చెబుతున్నాయనీ, ఆయా ప్రాంతాలనుబట్టి బియ్యం రకాలనుబట్టి. ధరలు మారుతుంటాయనీ అన్నారు. జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ యేడు ఇంకా ఎక్కువగా ధాన్యాన్ని సేకరించగలందులకై నిరుటికంటె కొంచెం ఎక్కువ ధరే నిర్ణయించవలసినదనీ సేకరించిన ధాన్యాన్ని

కిరసనాయిలుదొంగవ్యాపారాన్ని అరికట్టటానికి చర్యలు

నరఫరాలో కొరత లేదని, శ్రీ మాలవ్యా వివరణ

న్యూఢిల్లీ, డిసెం 11

"సంఘ విద్రోహ చర్యలు దేశ విద్రోహ నడవడిని అమలు పెడుతున్న దొంగ వ్యాపారస్థుల విషయంలో దయాదాక్షిణ్యాలు యేమాత్రం చూపబడవు అని [illegible] మంత్రి శ్రీ కె. డి మాలవ్యా ఈ మధ్య రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు. క్రిందటి వారం కిరసనాయిలు సరిగా అందుబాటుగాక ఢిల్లీలో కొంతమంది ప్రజలు ఇబ్బందులు పడటం గురించి మాట్లాడుతూ శ్రీ మాలవ్యా యిది చెప్పారు.

ఈ విషయంలో యింత వరకు తీసుకోబడిన చర్యల గురించి ముచ్చటించి శ్రీ మాలవ్యా, కిరసనాయిలు సక్రమంగా వుండని అన్నారు కొంగ వ్యాపారాన్ని అరికట్టటానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నిస్తుందని, నష్టములను అందజేస్తుందని. వినియోగదారుల సౌకర్యార్థం మార్కెటింగ్ సౌకర్యాలను అదనముగా కలిగిస్తుందని మంత్రి అన్నారు కొంగతనముగా ఎగుమతి చేయుట కలదు. దాచిపెట్టుకోటంవలన హేర్పడిన కొరతను తగ్గించటానికి అదనముగా స్టాకులను అందజేయటం జరుగుతుందని గూడా ఆయన చెప్పారు.

శ్రీ మాలవ్యా తన ప్రసంగంలో [illegible] యిలా చెప్పారు;

"మనకు కావలసిన కిరసనాయిలును అంతా మనం విదేశాలనుండి దిగుమతి చేసుకోమని చాలా మందికి తెలియకపోవచ్చు. దానిలో చాలా భాగం ఈ దేశంలోనే మన మూడు శుద్ధి కర్మాగారాలలోనే ఉత్పత్తి చేయబడుతోంది. మూడు శుద్ధి కర్మాగారాలు ఐదూ ఈ ఇంధనాన్ని తయారు చేస్తాయి. వీటిలో ప్రతి సంవత్సరం 80 లక్షల టన్నుల పెట్రోలియం వస్తువులు ఉత్పత్తి చేయబడుతాయి. దేశ అవసరాలలో 90 శాతం వరకు యివి వుండగలవు. మన మూడు శుద్ధి కర్మాగారాలలో శుద్ధిచేయబడిన పెట్రోలువంటి వస్తువులు కొన్ని మన అవసరాలకు మించి ఉత్పత్తి చేయబడుతున్నాయి. అదనపు సరుకులను మనం ఎగుమతిచేస్తుంటాము. అయితే కొన్ని వస్తువుల వుత్పత్తి మన అవసరాలను తీర్చలేకుండా వుంది, ముఖ్యంగా కిరసనాలు, డీసెల్ నూనె, ఫర్నేస్ ఆయిల్ ఈ వరానికి చెందుతాయి. కొరత మేర మన నీటిని దిగుమతి చేసుకుంటాము. మూడు శుద్ధి కర్మాగారాలలో వుత్పత్తి వీలైనంత గరిష్ఠ పరిమాణంలో వేవుంది-దిగుమతులద్వారా మన నిలవలను పెంచుకుంటున్నాము, అవిధంగా ఈ రోజున నవ్లయ్ పరిస్థితి పూర్తిగా సక్రమంగా వేవున్నది.

వినియోగంలో పొదుపు

మన రక్షణ కృషి విషయంలో మన రవాణా మార్గాలను పూర్తిగా వినియోగించుకొంటున్నాము విస్తృత పరుస్తున్నాము. రక్షణ అవసరాల వస్తువుల సరఫరాకు మిగతా వాటి రవాణా ప్రాధాన్య వివ్వవలసివున్నది. అందుచేత ఏదో ఒకసమయంలో వాటి అందుబాటుకు కొంత చేటు వుండవలసి రావటం జరిగవచ్చు. యుద్ధ రంగంలో జవాన్లకు కావలసిన వస్తువులు మనకు కావలసిన వాటికన్న చాలా ముఖ్యమైనవని మనం గుర్తించాలి. కాబట్టి మనం మనమాతృభూమికి తగ్గివిధ్దులమై దేశ భక్తులమై వున్నట్లయితే మన చిన్నచిన్న అవసరాల కొరకు త్వరపడి అవిధంగా మన పరిపాలకులను రక్షిస్తున్న సైనికులకు ద్రోహం తలపెట్టగూడదు.

శ్రీ రక్షణ అవసరాలకు, పౌర అవసరాలకు తగినంతగా మనకు పెట్రోలియం నిల్వలు పట్టణాలు, గ్రామాలలో వున్నాయని నేను యింతకు ముందు చాలాసార్లుచెప్పడం జరిగింది. అయితే స్వార్థం మానేసి త్యాగం చేయటంలోనే ప్రజానీకం సహకరించవలసి వున్నది. మన రక్షణకొరకు అవసర వస్తువులు కొంటానికిగాను విదేశమారకం ప్రతి పైసాను కూడ పెట్టటం దేశానికి యిప్పుడు అవసరమైవున్నది. కిరసనాయిలు దేశంలోనే ఎక్కువగా ఉత్పత్తి చేయబడుతున్నప్పటికి విదేశాల నుండి గూడా దిగుమతి చేసుకుంటున్నాము. అంటే విదేశ మారకాన్ని ఖర్చు చేస్తున్నామని అర్థం. అయితే ప్రస్తుత అత్యవసర స్థితిలో యితర అవసరాలను కొనగల్గటానికి వీలైనంత తక్కువగా కిరసనాయిలును వినియోగించుకోలేమా? అన్న ప్రశ్నకు మనం సమాధానం చెప్పవలసి వున్నది.

క్షేత్ర గ్రామస్థులు కిరసనాయిలును దీపాలకు ఉపయోగిస్తారు. పట్టణవాసులు వంటకు, దీపాలకు రెంటికొరకు వినియోగిస్తారు. ఈరెండురకాల వినియోగాలలోను పొదుపుకు కొరకాలు వీలుంది. దీపాలు తక్కువ కాలం పెట్టుకోవచ్చును. వంటపనులకు ఇతర ఇంధనాలను ఉపయోగించవచ్చు. కిరసనాయిలు వినియోగదారుల సంఖ్య అధికంగా వున్నందున ఏమాత్రం పొదుపు చూపినా అమృత ఫలితాలు సమకూరగలవని నా గట్టి నమ్మకం. రక్షణ కృషికి ప్రజలు మవర్ణ అభరణాలను యిచ్చారు. కిరసనాయిలు వాడకంలో పొదుపరితనం గూడా బంగారాన్ని యిచ్చినంత విలువైనదే. విద్యుచ్ఛక్తిని వినియోగించేవారు గూడా దాన్ని తక్కువగా వాడటం చాలా ముఖ్యం. దీని మూలంగా విద్యుత్ కేంద్రాలలో ఉపయోగించబడే పెట్రోల్ యింధనం పొదుపు అవుతుంది. విద్యుచ్ఛక్తి సౌకర్యాలు యింతవరకు లభించనివారితో వారు కష్టాలను పంచుకోవాలి. జాతీయ రక్షణ కృషికి పాటుపడవలసిన బాధ్యత అందరికి వుంది."

ఐదేళ్ళక్రితం గాలి దుమారంలో 'పామీర్ నౌక మునక'

హేగ్, డిసెం 11

ఐదేళ్ళక్రితం "పామీర్" గాలిదుమారంలో చిక్కుకుని మునిగి పోయింది. మునిగిపోయిందన్న విషయం రేడియో ద్వారా ప్రజల కెరుక పరచేరు. ఏనలై ఆరు మంది నరంగుల్లోను ఆరురుగు మాత్రం ప్రాణాలతో ఒడ్డుచేరుకున్నారు.

ఈ దుస్సంఘటన జరిగి అయిదేళ్ళు అయినా ఉపద్రవంఎలా సంభవించిందో ఇంతవరకు తెలేలేదు, కెప్టెన్ ఇతర ఉన్నత నౌకా ఉద్యోగులు అంతా ప్రాణాలు కోల్పోయేరు. వారి ఆచూకీయే తెలియదు. నౌకలో వరకు ఒక వైపు నుండి మరొక వైపుకు మార్పడం ఈ విపత్తు సంభవించి యుండవచ్చునని భావిస్తున్నారు. పెను గాలికి తెరచాపలు ఎగిరి పోయాయి. తెరచాలు తీవ్రత ఎక్కువైంది. నీరు నౌకలో వలికి ప్రవేశించింది. మునక ప్రారంభమైంది. ప్రాణం రక్షించుకుంటానికి చిన్న నావలు కూడ తక్కువగనే ఉన్నాయి. నీటిలో వేసి వాటిల్లో కొందరు దూకేరు. చూస్తూ చూస్తుండగనే కళ్ళల్లో "పామీర్" మునిగి పోయింది.

ఈ దుస్సంఘటన జరిగిన కొద్ది సేపటిలో ఆ ప్రాంతానికి అమెరికన్ నౌక "సాక్లస్" వచ్చి చూచే సరికల్లా అంతా మునిగి పోయింది, పామీరు మునిగి పోయింది. ప్రాణాలతో అయిదుగురు దొరికారు. అయిదు శవాలు దొరికాయి. అని రేడియో ద్వారా సమాచారాన్ని పంపింది. పామీర్ పశ్చిమ ఐళ్ళముండి నిర్విరామంగా పత్తి సముద్రాల్లోమా నౌకాయానం చేస్తున్నది. చివరకు గాలి దుమారంలో చిక్కుకుని మునిగి పోయింది. అనేక ప్రపంచ దేశాలకు చెందిన నౌకలు, విమానాలు మునిగి పోయిన పామీర్ ను పైకి తీయడంలో పాల్గొని సాహసం చూపాయి. పామీర్ మునిగి పోవడం ప్రపంచ నౌకా చరిత్రలోనే ఒక చెప్పుకో దగ్గ విషయం.

(యు. పి. యస్.)

పౌర రక్షణ దళం సర్వీసుల నిబంధనావళి

న్యూఢిల్లీ, డిసెం 11

పౌర రక్షణ దళంలో చేరగోరే వ్యక్తులకు కొన్ని ప్రమాణాలు వర్తిస్తాయి. విధులు, క్రమశిక్షణ, విధి నిర్వహణ విషయంలో వారు వీటికి కట్టుబడి ఉండవలసి ఉంటుంది. 1962వ సంవత్సరపు పౌర రక్షణ సర్వీసు నిబంధనలు అన్న పేరిట ఈ నిబంధనావళి దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

అర్హత

18 సంవత్సరాలు దాటిన స్త్రీ పురుషులెవరైనా ఇందుకు అర్హులే. అయితే వారు మామూలు పద్ధతిలో కనీస శిక్షణ తరగతిలో ఉత్తీర్ణులైనవారై ఉండాలి.

సైనిక దళాలు, పోలీసు లేదా ప్రాంతీయ సైన్యానికి చెందినవారెవరూ సాధారణంగా ఇందుకు అర్హులు కారు. అదే విధంగా అగ్నిమాపక దళాల సర్వీసులకూ, సహాయక దళాలు, సైనిక సర్వీసులలో పని చేస్తున్న పౌర సిబ్బందికి చెందినవారు కూడా ఇందుకు అర్హులు కారు. ఈ సర్వీసులో ఉండే మామూలుగా స్వచ్ఛంద, గౌరవ హోదాలో పని చేస్తారు. అయితే ప్రభుత్వం ఎప్పుడైనా ఎవరికైనా జీతం మీద పనిలో నియమించవచ్చు. అప్పుడు ఆ వ్యక్తికి జీతం, వెలవు, ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. వారిని రెండు సందర్భాలుగా-ఒకటి శిక్షణ నిమిత్త రెండోది క్రమశిక్షణ సంబంధమైన కారణాలు మూలంగా కలిగే ప్రమాదం నుంచి వ్యక్తులను, ఆస్తులను కాపాడడానికి డ్యూటీకి పిలుస్తారు. ఎవరైనా ఏదైనా ఆటంకం కలిగిస్తే అతనికి రూ. 500 ల వరకు జుర్మానా విధించవచ్చును. శిక్షణ పొందుతున్నప్పుడు కానీ లేదా డ్యూటీ మీద ఉన్నప్పుడు క్షేమం తర్వాత వచ్చే ఇతర పరిహారాలు కూడా కమాండరు లేదా ఇతర పై అధికారి నుంచి నిర్దిష్టమైన అనుమతి ఉంటేనే తప్ప గైరు హాజరు కాకూడదు. సర్వీసులో చేరిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణింపబడతారు. అందువల్ల అతను తన విధులకు సంబంధించిన ఏవిషయమైనా కూడా వ్రాతిలకు, లేదా ఏదైనా రాజకీయ సంస్థ లేదా సంఘానికి సమాచారం అందచెయ్య కూడదు. అతను తనకు అందిన సమాచారం అంతా అతి రహస్యముగా ఉంచుకోవాలి.

విధి నిర్వహణ

సర్వీసులో ఉన్నంతకాలం అతనికి సర్వీసుకు సంబంధించిన పూర్తి రక్షణ వర్తిస్తుంది. అయితే అతని సర్వీసు అవసరం లేనప్పుడు అతనిని సర్వీసును నిలిపివేయవచ్చును. ఆరోగ్యకారణాలను, నైతిక దృష్ట్యా దుర్మార్గ చేసినందుకు లేదా ఈసర్వీసులో సక్రమంగా చేరడానికి తప్పుడు ప్రకటన చేసినందుకు శిక్ష విధించబడిన సందర్భాలను పురస్కరించుకొని ఏ సభ్యుణ్ణి అయినా సర్వీసు నుంచి తొలగించవచ్చును, సర్వీసు వదులుకొని పోదలచిన వ్యక్తి కనీసం రెండు వారాల ముందుగా వ్రాతపూర్వకంగా నోటీసు ఇవ్వాలి. సర్వీసులో ఉన్న వ్యక్తులు తమదుర్వినియోగం లేదా అశ్రద్ధ మూలంగా ప్రభుత్వానికి కలిగిన ఏవిధమైన నష్టాన్ని అయినా భరించవలసి ఉంటుంది. వారు శిక్షణ పొందుతున్నప్పుడు లేదా డ్యూటీమీద ఉన్నప్పుడు తమకు లేదా తమ ఆస్తికి కలిగిన నష్టానికిగాను ఇందుకు సంబంధించిన అధికారవర్గం నిర్ణయించిన విధంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుంది.

నూనెబావుల వివరాలు తెలిపే కంప్యూటర్

లండన్, డిసెం 11

ప్రపంచంలోని నూనె బావులకు ఇప్పటికంటే ప్రయోజనకరంగా ఉపయోగిచే విషయంలో నిపుణులకు సహాయపడగల కంప్యూటర్ ను లండన్ చేరువలోని బ్రిటిష్ పెట్రోలియం కంపెనీ శాలూరు పరిశోధనా కేంద్రంలో పరీక్షించుతున్నారు.

నూనె బావుల వద్ద, పని చేసే ఇంజనీర్లు ఆబావి వివరాలను లండన్‌లోని కంప్యూటర్ కు అందజేస్తారు, ఆ వివరాలను పరిశీలించి వీలైనంత ఎక్కువ ప్రయోజనకరంగా ఆ బావినుంచి నూనెను తోడే పద్ధతిని ఇంజనీర్లకు తెలియ జేస్తారు, నిపుణులు.

అవాంతరపరిస్థితిలో రచయితల కర్తవ్యం

ఆంధ్ర విశ్వసాహితి గోష్ఠి వివరాలు

హైద్రాబాద్, డిసెంబరు 11

ఆంధ్ర విశ్వసాహితి ఆధ్వర్యాన వై.యం.సి.ఏ.లో ఈనెలకు తేదీన జరిగిన సాహిత్య సమావేశము శ్రీపోతుకూచి సాంబశివరావు అధ్యక్షతనవహించారు. రాజమండ్రిలో జనవరి మొదటి వారములో జరగబోయే రెండవఅఖిల భారత తెలుగురచయితల మహాసభకు రచయితలందరు ప్రతినిధులుగ చేరవలసిందని విజ్ఞప్తిచేశారు. భారత దేశం దురాక్రమణకు గురైన తరుణంలో ఇటువంటి రచయితల మహాసభకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని వివరించారు జాతీయ రక్షణకు పర్వదిన కళాకారుల రచయితల కమిటీ పక్షాన అందరు విరివిగా జవాన్లకు పుస్తకాలిచ్చి సాయము చేయవలసిందని కోరారు.

ఈసందర్భములో దేశములో ఏర్పడిన అత్యవసర పరిస్థితిలో రచయితల బాధ్యతకమిటీఅన్న విషయంపై చర్చ జరిగింది. శ్రీ కోటాగోపరావు (అడ్వొకేటు)ఈచర్చ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశములోని రచయితలందరు కూడా దేశానికి భంగకరమైన ప్రచారాన్ని అరికట్టి ఉత్తమమైనట్టి సాహిత్యాన్ని, భావాలను ప్రచారం చేయాలన్నారు. ఇదే కాకుండ రచయితలు ప్రజలలో ఒక మానసిక చైతన్యం కలిగించి వారిని అత్యవసర పరిస్థితిని అర్థంచేసుకోనేలా చేయాలన్నారు. శ్రీ ఇమ్మనేని దక్షిణామూర్తి మాట్లాడుతూ రచయితలు ఒక సాహిత్యంద్వారానేకాక త్యాగాన్ని కూడా అలవాటుచేసుకొని తమ రక్తదానముచేసి కాపాడాలను కుంటారు.

శ్రీ టి. విజయరాఘవాచారి మాట్లాడుతూ రచయితలు సాధారణంగా ఆర్థిక చిక్కులతో బాధపడుతున్నారని అటువంటి సమయంలోనే త్యాగంచూపిస్తే దానివిలువ హెచ్చునని అంచనవల్ల తమ గ్రంథాలమీద ఆదాయం జాతీయ రక్షణనిధికి ఇవ్వాలని అన్నారు. పైగా రచయితలను ప్రోత్సహించటంలో అనేక విధాల ఆశయ పక్షపాతం చూపించుచున్నారని ఆయన హెచ్చరికచేశారు. శ్రీ గేదియల్ మాట్లాడుతూ పుస్తక పరిశ్రమ రంగంలో తనకున్న అనుభవాన్నిబట్టి చెప్పాలంటే రచయితలందరు రచయితలు తమ శక్తినంతా ఉపయోగించి ప్రజలను వీరులుగాచేయటం తమ కర్తవ్యంగా పెట్టుకోవాలన్నారు. శ్రీ రమేష్ చంద్ర ప్రసంగిస్తూ సాహిత్యంద్వారానే రచయితలు దేశభక్తి చాటాలన్నారు. శ్రీ మురళీధర్ ప్రసంగిస్తూ ఉత్తేజకరంగా రచయితలు చేసే కృషిని సమీకరించటానికి తగిన సంస్థ ఒకటుండాలని అన్నారు. అదేవిధంగా రచయితలు ఒక ఉద్యమాన్ని పురస్కరించుకొని చేసిన రచనలకు పత్రికలలో విలువ ఇవ్వకపోయినచో వాటి ప్రయోజనం నశిస్తుందని హెచ్చరికచేశారు.

శ్రీ అరిపిరాల విశ్వం మాట్లాడుతూ అసలు రచయితలుచేసే కృషి అంతా జాతిపరిరక్షణకు దేశం తగు విధంగా సత్కరించాలన్నారు. సహాయ నిరాకరణచేసే దుష్టశక్తులన్నీ రంగునుంచి తొలగిస్తేనే ఉత్తమ సాహిత్యం వెలువడుతుందన్నారు. శ్రీ వేలూరి సహజానంద టాల్‌స్టాయ్ గురించి మాట్లాడుతూ దేశంలో అనేక సమస్యలు ఉత్పన్నమైనప్పుడు టాల్‌స్టాయ్ ఉత్తమ సాహిత్యాన్ని సృష్టించారన్నారు. ప్రజలలో సాంఘిక చైతన్యం తీసుకువచ్చే బాధ్యత రచయితదేనని అసలు సాంఘిక అనర్థాలకు అస్థిమూలం అని మొట్టమొదట "స్టాల్ స్టాయ్" ద్వారానే "మార్క్స్" ఆ సిద్ధాంతాన్ని గ్రహించాడనిఅన్నారు. రచయితలు తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకొని నిరంకుశ ప్రతిభతో [illegible] శాలేకాని జానిన కాకూడదన్నారు. శ్రీ గ్రేదియల్ వచనరచన కావ్య, కవిత్వ భాష అనే విషయంపై ప్రసంగిస్తూ కవిత్వానికి, వచనరచనకు వివిధమైన భాష ఉపయోగించాలి. ముఖ్యముగా కవిత్వభాషలో ధ్వని, భావం, రెండు ఉండేలా రచనచేయాలి. సరైన భాష ఉపయోగించినప్పుడే వచన కవిత్వం రాణిస్తుందన్నారు.

శ్రీ విజయ రాఘవాచారి సభ్యులకు ఆహ్వానము చెప్పి వందన సమర్పణ చేశారు.

డాక్టరు రమేశ్ చంద్రగార్గు

న్యూఢిల్లీ, డిసెం 11

ఉత్తర ప్రదేశ్ వైద్యశాఖాధికారులలో ఒకరైన డాక్టరు రమేశ్ చంద్ర గార్గు నరాల వ్యాధుల శస్త్రచికిత్సా విధానాలలో శిక్షణ పొందడానికి సంవత్సరం కిందట బ్రిటన్‌కు వెళ్ళాడు. బర్మింగ్ హామ్‌లోని సురుల్లెండ్ బర్వ్ ఆస్పత్రిలో 20రోగులున్ని ఒక వార్డు లోపని చేస్తున్నారు. ఇప్పుడు త్వరలో లండన్‌కు వెళ్లి న్యూరోరేడియాలజీలో శిక్షణ పొందుతారు.

గ్రామ వార్తలు

చైనా దురాక్రమణకునిరసన

కోరుట్ల, డిసెంబరు 11

కరీంనగరం జిల్లా కోరుట్ల పేరేజ పారిశ్రామిక సహకార సంఘ మేనేజింగ్ కమిటీ శ్రీ సి. ప్రభాకర్ అధ్యక్షతన ఈ నెల 1వ తేదీన సమావేశమై భారత దేశము పైన చైనా జరిపిన దురాక్రమణను నిరసించింది. మాతృదేశ రక్షణార్థం జరిపిన పవిత్ర పోరాటములో అసువులుబాసిన వీరులకు శ్రద్ధాంజలిని ఘటించారు. భారత ప్రధాని శ్రీ నెహ్రూ ప్రతిపాదనలకు చైనా అంగీకరించి శాంతియుత పరిష్కారము చేసుకునాలని కోరుతు తీర్మానించబడింది.

సిరిసిల్ల సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

సిరిసిల్ల, డిసెంబరు 11

ఆంధ్ర ప్రదేశ్ సిరిసిల్ల సమితి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు ఈ నెల 2వ తేదీన శ్రీ జి. మల్లేశం (జిల్లా పరిషత్ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి) అధ్యక్షతన జరుపబడి ఈ దిగువనవారు ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు బడిరి.

అధ్యక్షులు:- యస్. భాస్కర్
ఉపాధ్యక్షులు:- ఎం. నర్సయ్య
కార్యదర్శి:- వి. శ్రీనివాసరావు
సహాయ కార్యదర్శి:-గోవరాజు
కోశాధికారి:-ఎం. నర్సింహారెడ్డి

సిద్ధిపేటలో స్కౌట్సు శిబిరం

సిద్ధిపేట, డిసెంబరు 11

ప్రభుత్వ స్థానిక బహుళార్థ సాధకోన్నత పాఠశాల స్కౌట్స్ వారు "కనిగిరి" లో క్యాంప్ వేసి యీ నెల 8వ తేదీ ఉదయం క్యాంప్ ముగించుకొనిరి. ఈ క్యాంప్ శ్రీ టి. సత్యనారాయణ (స్కౌట్ మాస్టర్) ఆధ్వర్యమున జరుపబడినది క్యాంప్‌ను విజయవంతము చేయడములో ఈ క్రింది ఉపాధ్యాయులు సంపూర్ణ సహకారము నొసగిరి.

వి కృష్ణమూర్తి, శ్రీ వై. జి. క్రిష్టఫర్, ఆర్. ప్రభాకర్, అమీర్ హమ్జా, శ్రీ వై. వి. వరసింహారావులు (ప్రధానోపాధ్యాయులు) శ్రీ. పి వి. సత్యయ్య, (స్కౌట్స్ మాస్టరు) శ్రీ ఎం. నర్సయ్య మరియు తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు క్యాంప్ దర్శించి స్కౌట్స్‌కు తగు ప్రోత్సాహము నొసగిరి.

"విద్యార్థుల గ్రామం"

మాంచెస్టర్, డిసెం 11

మాంచెస్టర్ పైన్సు, సాంకేతిక కళాశాలలోకు 2000 మంది విద్యార్థుల నివాసానికి కొత్త "గ్రామం" నిర్మించుకున్నారు ఇప్పుడు వీరు ఆరు బ్లాక్‌లలోని గదులలో ఉంటున్నారు.

16 ఎకరాల స్థలంలో నిర్మిస్తారు ఈ గ్రామాన్ని—మూడు డైనింగ్ హాల్స్, సమావేశ, వ్యాయామశాలలు రచయితలకు అధ్యాపకులకూ ప్రత్యేక అపార్టుమెంట్లు, ఈతకొలను, దుకాణాల సంద్రమూ మోటారు కార్లను నిలిపే మందిర మూనిర్మిస్తారు ఈ "గ్రామంలో" నిర్మాణానికి పౌ45,00,000 అవుతుంది. ఈ కళాశాలలో ఇప్పుడు 2,150 మంది విద్యార్థులున్నారు క్రొత్త భవనాలనిర్మాణం పూర్తి అయ్యేప్పటికి దాదాపు 5,000 మందిఅవుతారు

తుపాకి కాల్పుల అభ్యాసం

హైదరాబాద్, డిసెం 11

హైద్రాబాదు జిల్లా మేడిచెల్ తాలూకాలోని పాపంపేట రేంజిలో 1962 డిసెంబరు 20వ తేదీన ఉ 8—30 గంటల నుండి సా 4.00 గంటల వరకు భారత సైనికులు రెజిమెంటు తుపాకి కాల్పుల అభ్యాసం జరుగుతుంది తుపాకి కాల్పుల సమయంలో యీ వాటిల్లిన తేదీ నుండి వారం రోజులలో సైనికుల వెంట ఉండే రిసెప్షనిస్టు అధికారికి నష్టపరిహారార్థమై దరఖాస్తు చేసుకోవలెను. పరిహారంలో ఉన్న గ్రామాల పేర్లు:—1. పాపంపేట. 2. తోమరాసపేట. 3. బాసాల్ 4. అద్రసపల్లి 5. వడ్డెమర్రి, 6. హాశీరపల్లి, 7. తూముకుంట, 8. కేశవపూర్ ప్రమాద ప్రాంతంలో మనుషులు కానీ, పశువులు కానీ ఉండరాదు, ప్రవేశించరాదు. ఈ రేంజీలలో సైనికులు ఉపయోగించిన తూటాలు వగైరాల దగ్గరికి పోరాదు. ముట్టరాదు. వాటిని తూటాలను యెవ్వరూ ముట్టరాదు. అలేగాక అనికపడి పడితే వెంటనే ఆ విషయాన్ని గ్రామాధికారులకు తెలియజేయాలి. ఈ తుపాకి కాల్పుల వలన గా ప్రాణనష్టం కానీ ఆస్తి నష్టం కానీ సంభవిస్తే, నష్టం 9, రామలింగంపల్లి, 10. ఆకిరెడ్డిపల్లి 11. కేశవగుట్ట, 12. యాదగిరిపల్లి, 13. గుడిసరవల్లి, 14. ఉప్పరపల్లి, 15. కాకాగూడ, 16. శమ్మాయపల్లి 17. ధర్మవర, 18. ఇద్గా.

శ్రీ నందాతో డాక్టర్ తులసీగిరినమావేశం

న్యూఢిల్లీ, డిసెం 11

నేపాలు విదేశాంగమంత్రి. డాక్టర్ తులసీగిరి యిక్కడ కేంద్ర ప్రణాళిక, కార్మిక, ఉపాధికల్పనశాఖ మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందాను కలుసుకున్నారు.

భారత దేశం సహాయంతో నేపాలులో అమలు జరుగుతున్న ఆర్థిక సాంకేతిక సహాయ కార్యక్రమాల ప్రగతిని వారు సమీక్షించి, ఆయా పథకాల అమలును త్వరితపరచడానికి తీసుకోదగు చర్యలను గురించి చర్చ జరిపారు.

ముద్రణా సాంకేతిక విద్యలో డిగ్రీతరగతులు

లండన్, డిసెం 11

కామన్ వెల్త్ దేశాల విద్యార్థులకు ఉపయోగపడేరీతిలో ఎడింబరోలోని హెరియట్- వాట్ కాలేజీలో "ప్రింటింగ్ టెక్నాలజీలో" డిగ్రీకి సరిపోయే అర్హతల శిక్షణ తరగతులు ఏర్పాటవుతున్నవి. శిక్షణ నాలుగు సంవత్సరాలు-కామన్ వెల్త్ దేశాలలో ఇట్టి శిక్షణ తరగతులు మరెక్కడా లేవు. శిక్షణ వివరాలను లండన్‌లోని కామన్ వెల్త్ హైకమీషనర్లకూ, కామన్ వెల్త్ దేశాలలోని విద్యాసంస్థలకూ పంపించారు. మొదట తరగతులు 1963 సంవత్సరంలో ప్రారంభమవుతవి. ఆధునిక ముద్రణ పద్ధతులలో శిక్షణ ఇస్తారు, ముద్రణ శాస్త్ర వేత్తలనూ, నిపుణులనూ తయారు చేస్తారు.

మానవ హక్కుల దినోత్సవం

న్యూఢిల్లీ, డిసెం 11

మానవ హక్కులకు సంబంధించిన మొదటి అంతర్జాతీయ చట్టం మూడు సంవత్సరాల సమగ్ర పరిశీలనానంతరము 1948 డిసెంబరు 10 వ తేదీన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సంపూర్ణ సమావేశంలో తీర్మానింపబడింది. ఇందులో సుదీర్ఘమైన ఉపోద్ఘాతం, 22 క్లాజులు వున్నాయి.

ఈ ఉపోద్ఘాతంలో మానవ హక్కులను న్యాయశాస్త్ర రీత్యా రక్షించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పబడింది. ఈ ఉపోద్ఘాతంలో ఇలా వుంది, "మానవ హక్కులను నిరాదరణ, పట్యాభావాలతో చూడడంవల్ల రెండవ ప్రపంచ యుద్ధానికి ముందూ తరువాతకూడా పైశాచిక చర్యలు మానవత్వానికి కళంకాన్ని ఆపాదించాయి. వివాదాస్పదమైన సమస్యలే ప్రాథమిక సమస్యలు మూలమని అవి చాటి చెప్పాయి. నియంతృత్వపు శృంఖలాల నుంచి బయటపడడానికి మానవత్వాన్ని హింసాత్మక చర్యలకు ఒత్తిడి చేయకుండా మానవ హక్కులను న్యాయశాస్త్రరీత్యా రక్షించడం అవసరం."

మానవ హక్కులకు పెంపొందించడానికి, గౌరవిచడానికి ఈ ప్రకటన అన్ని దేశాలకూ కూడా సామాన్య ప్రమాణాన్ని కల్పించాలని కోరింది. దాని ముగింపులో ఇలా వుంది:

"మానవ హక్కులకు సంబంధించిన ఈప్రకటన సర్వ మానవ జాతి సాధించిన విజయానికి ప్రమాణంగా జనరల్ అసెంబ్లీ ప్రకటిస్తున్నది. మానవసమాజంలోని ప్రతివ్యక్తి ప్రతివిభాగం ఈ ప్రకటనను అనవరతం దృష్టిలో వుంచుకొని, యీహక్కులను అందరూ గౌరవించి అమలు పరచడానికి ప్రచారం చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అభ్యుదయకరమైన వివిధ చర్యలు క్రమేణా తీసుకోవడంద్వారా యావత్ప్రపంచ లోనూ ఈ హక్కులు పరిగణింపబడడానికీ, అమలు పరచబడడానికీ, వీటిని ప్రజలు, సభ్య దేశాలు మన్నించడానికి అవకాశం కల్పించాలి.

జనరల్ అసెంబ్లీ ఆమోదించిన ఈ మానవ హక్కుల ప్రకటన ప్రథమ వార్షికోత్సవం అమెరికాలో ప్రెసిడెంట్ ట్రూమన్ 1949 డిసెంబరుపర తేదీన జారీ చేసిన ప్రకటన క్రింద జరిగింది. ఈ వార్షికోత్సవం ప్రతియేటా డిసెంబర్ 10వ తేదీన జరగాలని ఆ ప్రకటనలో ఆదేశించబడింది.

ప్రథమ వార్షికోత్సవం

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రతినిధులు ఈ మహోత్సవానికి, గోష్ఠికి న్యూయార్క్‌లోని కార్నెగీ హాలులో 1949 డిసెంబరు 10వ తేదీన సమావేశమయ్యారు, అందులో జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు రోములో, ఐక్యరాజ్య సమితి కార్యదర్శి శ్రీ ట్రిగ్వేలీ, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఎలీనార్ రూజ్వెల్టులు దాని ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఆ సందర్భంలో ప్రముఖ బ్రిటిష్ నటుడు సర్ లారెన్స్ ఒలివర్ ఆ ప్రకటన ఉపోద్ఘాతాన్ని చదివారు.

ఈ మానవ హక్కుల ప్రకటన మన తరంలోని ప్రపంచ సంస్థ పవిత్ర ప్రణాళికలో ఒకటి. మరొక లా చూస్తే, ఇదు సైద్ధాంతిక కృషి చేసిన మానవతావాది, శ్రీమతి ఎలీనార్ రూజ్వెల్టు స్మృతికి ఇదొక సజీవ నిదర్శనం!

చిత్రసీమ

వాణీకళా మూవీస్

వాణీకళామూవీస్ వారివాగ్రతి తెలుగుచిత్రనిర్మాణానికిప్రారంభోత్సవం యీనెల 8వ తేదీ ఉదయము హైదరాబాదు సారథి స్టుడియోస్‌లో జరిగి టైటిల్ సాంగ్ రికార్డు చేయబడింది. ఈకార్యక్రమానికి పలువురైన ప్రముఖులలో నవయుగ, పూర్ణా, వాణీ డిస్ట్రిబ్యూటర్లు. శ్రీఅక్కినేని నాగేశ్వరరావు, సోభన్ బాబు ప్రభృతులు కలరు. ఈచిత్రానికి నిర్మాతలు శ్రీయుతులు డి.ఎల్. నారాయణరావు, పి. ఎల్. నరసింహారావుల కృషిని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభినందించారు. తమిళంలో తీయబడ్డ ఆముదవల్లి చిత్రానికి తెలుగుడబ్బింగ్ శ్రీ ఎ. వేణుగోపాల్ దీనికి సంభాషణ పాటలు వ్రాశారు. శ్రీలక్ష్మణ రావు సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

కానుకొలను ప్రొడక్షన్స్

మచిలీపట్నంలోని శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం అధిపతిగా ఏర్పాటు చేయబడిన కానుకొలను ప్రొడక్షన్స్ చిత్ర నిర్మాణ సంస్థ హైద్రాబాద్ కార్యాలయం హైదర్ గూడాలోని 8-6-170సు. భవనంలో నవంబరు 26 తేదీన ప్రారంభించబడింది. నాడు జరిగిన సమావేశానికి రాష్ట్ర మద్యనిషేధ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షతవహించి నూతనచిత్రనిర్మాణ సంస్థకు విజయాన్ని ఆశాంక్షించారు. శ్రీ కె. గురుమూర్తి స్వాగతమిచ్చారు.

కానుకొలను ప్రొడక్షన్స్‌వారు ఈ నూతన చిత్ర నిర్మాణ ప్రయత్నంలో పలువురు క్రొత్త వారికేస్థానం యివ్వాలని నిర్ణయించుకున్నారు. "సుఖదుఃఖాలు" అను సాంఘిక చిత్రాన్ని వీరుతీస్తారు. దర్శకులు రజనీకాంత్, పాటలు- మాటలు. ఆరుద్ర, సంగీతం టి.వి.రాజు.

ప్రభుత్వ టి. బి. శానిటోరియం
సూపరింటెండెంటు కార్యాలయం,
అనంతగిరి, విశాఖపట్నం.

ప్రకటన

విషయం :- 1963-64 సం॥ లో విశాఖపట్నం, అనంతగిరిలోని ప్రభుత్వ టి. బి. శానిటోరియానికి కావలసిన ఆహార పదార్థాలు అవసరమైన ఇతర ఆనుషంగిక వస్తువుల సరఫరాకై టెండర్లు.

1963 ఏప్రిల్ 1 వ తేదీ నుండి 1964 మార్చి 31 వ తేదీ వరకు దిగువ 8 గ్రూపులలో తెల్పిన ఆహార పదార్థాలు. యితర వస్తువులు సరఫరా చేయడానికి రెండు ప్రతులలో సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. 1963 జనవరి 7 వ తేదీ సోమవారం మ॥ 2-00 గంటలలోపుగా అందునట్లు టెండర్లను పంపాలి. త్వరగా చెడిపోయే పదార్థాలు రోజు వారీ సరఫరాలో చేర్చబడ్డాయి. రోజువారీ కొవ్వున అవసరమైన పదార్థాల పట్టికను కంట్రాక్టర్లకు ఇవ్వడం జరుగుతుంది.

గ్రూపులు :

1. పశుకులు, నూనెలు
2. పాలు, పెరుగు, వెన్న
3. రొట్టె, బన్, బిస్కెట్లు
4. మాంసం, గుడ్లు, కోళ్లు, చేపలు వగైరా.
5. ఫలాలు
6. కూరగాయలు
7. ఐస్, పరిశుద్ధపరచిన వాటర్
8. బొగ్గు వంట చెరకు.

టెండర్లు దాఖలు చేయాల్సిన అఖరు తేదీన మ॥ 2-00 గంటలకు పోయిన అయిన టెండరుదార్ల సమక్షంలో ఆనుషంగిక సూపరింటెండెంటు టెండర్లను తెరుస్తారు.

నిర్ణీత ఫారాలలో టెండర్లను పంపాలి. టెండరు ఫారాలను ఆనుషంగికంది పొందవచ్చు. దీనికై ప్రతి గ్రూపునకు చెందిన ప్రతి టెండరు పెట్టుకు రు. 2 (రూపాయలు రెండు మాత్రమే)లు చెల్లించాలి. ఈ రుసుము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని, ఏదేని ప్రభుత్వ ట్రెజరీలోగాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర "XXIII - మెడికల్ - మిసిలేనియస్" అనే పద్దులో విడి విడిగా చలాన్లద్వారా చెల్లించి, టెండరు ఫారాలను పొందడానికై యీ చలాన్లను దాఖలు చేయాలి. టెండరు ఫారాలను విక్రయించే కార్యాలయంలో ప్రతి టెండరు పెట్టుకు 0.04 నయాపైసలు అమ్మకం పన్నుగా రొక్కరూపంలో వసూలు చేయడం జరుగుతుంది.

శానిటేరియం సూపరింటెండెంటుకుండి అవసరమైన వస్తువుల టెండర్లు, టెండరు ఫారాలు, టెండరు పరతులు ఎగ్రాలను దరఖాస్తుపై పొందవచ్చు.

(సం) సూపరింటెండెంటు
ప్రభుత్వ టి. బి. శానిటోరియం
అనంతగిరి, విశాఖపట్నం.

చిన్న భూస్వాములకు
అనుకూలమైనది



కిర్లోస్కర్ ఇంజన్ పంపింగ్ సెట్

మీ పొలములు ఏవైనాసరే, కిర్లోస్కర్ పంపింగ్ సెట్లు వాటికి సరియైన నీటి సరఫరాచేసే పనిని చేగడుగా జరుపును. ఈ సెట్లు యుంచుగల ఇంజన్ మరియు పంపు రెండున్ను కిర్లోస్కర్ నిర్మితం గనుక దానివల్ల సంతృప్తికరమైనవని గ్యారంటీచేయబడినవి. మీ జిల్లాలోగాని లేక తాలూకాలోగాని మా వ్యాపారులుగలరు గనుక విడిభాగములుగాని లేక సర్వీస్‌గాని పొందుటకు ఏవిధమైన కష్టమూ లేదు. ప్రభుత్వ ఆరుపు పద్ధతి ప్రకారంకూడా కిర్లోస్కర్ పంపింగ్ సెట్లు లభించుచున్నవి.

వివరములకు కోసం వ్రాయండి :
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
కిర్లోస్కర్‌వాడి, జిల్లా, సంగ్లి

బ్రాంచి ఆఫీసు:- కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.
888/2 జి. 8, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (ఆం-ప్ర)

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రసాద్ ఆర్టు పిక్చర్స్
భార్యాభర్తలు తెలుగు
శ్రీ॥ ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, గిరిజ.
దిల్‌షాద్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—నవయుగ

8వ సంయుక్త వారం!
విశాల్ ప్రొడక్షన్స్ వారి:
మదనకామరాజు కథ (తెలుగు)
శ్రీ॥ శాంతారావు, రాజశ్రీ, సత్యనారాయణ, రాజనాల, అనూరాధ.
అశోక్ హైదరాబాద్. ఆటలు: 3-45, 6-30, 9-30.
మనోహర్ సికింద్రాబాద్. ఆటలు: 6-30, 9-30.
8వ వారం శ్రీ॥ రామ- వరంగల్.
మరియు శ్రీ॥ ప్రకాశ్- నిజామాబాద్
పూర్ణా పిక్చర్స్ విడుదల.

కళాకారులు
నిత్య విద్యార్థి
సెవెన్‌స్టార్స్ సిండికేటు
విద్యార్థి నాటికల పోటీ
బహుమతుల నందిస్తూ
శ్రీ॥ ఎ. నాగేశ్వరరావు సందేశం
(మా విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 11

"ఉన్నత విద్యారంగాలలోదేనిలో నైనా విద్యార్థి దశగడిచి నిష్ణాతుడైన వాడు అందులోడం సాధ్యమేమోగాని యావజ్జీవితము విద్యార్థిగానే ఉండి ప్రతినిత్యము కొత్త అనుభవాలతో కొత్త విద్యను నేర్చుకొనేరంగం కళారంగం. అందువల్ల కళాకారుడు నిత్యవిద్యార్థి" అని ప్రముఖ సినీ నటుడు శ్రీ॥ అక్కినేని నాగేశ్వరరావు నిన్న రాత్రి రవీంద్ర భారతిలో వర్ధాలైన ఒక సాంస్కృతిక వేదికలో ప్రసంగిస్తూ అన్నారు.

అఖిలభారతీయ విద్యార్థిసంఘాలు దాదాపు 22 బృందాల వరకూ పాల్గొన్న అంతర్‌కళాశాలల నాటికల పోటీలను విద్యానగర్‌లోని సెవెన్ స్టార్స్ సిండికేట్ వారు నిర్వహించగా అందు బహుమతి విశేషాలను నిర్ణయించి యీ సమావేశములో శ్రీ॥ అక్కినేని నాగేశ్వరరావు షీల్డులను, కప్పులను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ గౌరవ కార్యదర్శి శ్రీ॥ వసలసూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు.

సెవెన్ స్టార్స్ సిండికేట్ మూడు సంవత్సరాల క్రితము వర్షాకాలమునగా తన కార్యక్రమాల ద్వారా ప్రజాభిమానాన్ని చూరగొంటున్నదనీ యీపారి నైనాడు రాష్ట్రమంతటవల్ల వర్షదిన అవాంతరపరిస్థితిలో విద్యార్థి కళాకారుల సేవను జాతీయ దృష్టితో సమీకరించే ఉద్దేశముతో అంతర్‌కళాశాలల నాటికల పోటీలు జరిపి దీనిపై వచ్చిన నికర ఆదాయాన్ని జాతీయ రక్షణనిధికి సెవెన్‌స్టార్సు సిండికేటు ఇస్తున్నదనీ దాని అధ్యక్షుడు శ్రీ॥ శాంతిప్రియ తెలిపారు.

సాధారణంగా డిసెంబరులో హైదరాబాదులో ఆంధ్రాభ్యుదయోత్సవాల్ని విద్యార్థి సంఘాలు నిర్వహించడము పరిపాటి. ఈ యేడాది ఆ ఉత్సవాలకు యీ సెవెన్‌స్టార్సు సిండికేటు కృషి ప్రత్యామ్నాయ మనిపించింది. గత మూడేళ్లుగా విద్యార్థి వేదికలమీద నాటికల పోటీలలో పాల్గొడము మానివేసిన మహిళాకళాశాలలు యీ పోటీలలో పాల్గొన్నాయి.

శ్రీ॥ అక్కినేని నాగేశ్వరరావు బహుమతి గ్రహీతలు తాము గొప్పవారమని భావించుకోవడం తగదనీ, బహుమతులు పొందని వారు మూడాకమవంటి సమర్థులేనవే భావంతో వ్యవహరించడం మంచిదని తాము స్వానుభావంవల్ల నేర్చుకున్నానని యీ సందేశాన్నే తాను విద్యార్థి నటీనటులకు అందజేయదలిచానని పేర్కొన్నారు. క్రమశిక్షణాత్మకమైన విద్యార్థి వేదికను నిర్వహించినందుకాయన సెవెన్ స్టార్స్ సిండికేట్‌ను అభినందించారు.

సిండికేట్ సహాయకార్యదర్శులలో ఒకరైన శ్రీ॥ వి. వి. రంగారావు ప్రసంగిస్తూ పైనా దండయాత్ర దృష్ట్యా శత్రువులకు సాయపడకుండేటి అంతశ్శత్రువుల నుండి జాగ్రత్త ఎక్కువ అవసరమన్నారు.

ఉత్తమ నాటికలుగా ఎంపికచేయబడిన నాటికలు ప్రదర్శించబడ్డాయి.

భారతీయ విద్యాభవన్ రజతోత్సవాలు

బొంబాయి, డిసెం 10

భారతీయ విద్యాభవన్ రజతోత్సవాలకు ఈనెల 20 వ తేదీన రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవము చేస్తారు. వీరు డిసెంబరు 24వ తారీఖున సాయంత్రం పబ్లిక్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తారు.

జనరల్ నివిన్ రంగూన్ ప్రయాణం

లండన్, డిసెం 10

ఇక్కడ జరుగుతున్న ఆరురాజ్యాల సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన జనరల్ నివిన్ రేపు ఉదయం రంగూన్ వెళ్ళిపోతున్నారు. విరిస్థానే బర్మా ప్రతినిధివర్గానికి బర్మా విదేశాంగమంత్రి వాయకత్వం వహిస్తారు.

లెఫ్టినెంట్ జనరల్ భాటియా

న్యూఢిల్లీ, డిసెం 11

సైనికదళాల వైద్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ నిన్న ఢిల్లీ అప్పగించిన లెఫ్టినెంటు జనరల్ ఎస్. పి. భాటియా యీనెల 9 నుంచి శరీర శాస్త్రం, ఇతర అనుబంధ శాస్త్రాలకు చెందిన రక్షణ సంస్థ డైరెక్టరు పదవిలో చేరారు. ఈ సంస్థ ప్రస్తుతము మెటికాఫ్ గృహంలో నిర్వహించబడుతున్నది దరిమలా ఈసంస్థ మద్రాసుకు తరలించ బడుతుంది.

హైదరాబాద్-ఎ
405.4 మీ (740 కిలోహెర్జ్)
డిసెంబర్ 18 గురువారం

ఉ॥ 6-30 మంగళాచరణ, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 సంగీత పరిచయం 7-45 భక్తి సంగీత్ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు, (ఉర్దూ), కార్మికుల కార్యక్రమము, 1-00 మహాభారత నుండి పద్య పఠనం: వి. సత్యనారాయణమూర్తి విజ్ఞాన విధి వివిధి 1-30 1-00 స్త్రీలకు అన్నమాచార్యులగారి కీర్తనలు 1-45 విరామ సంగీతం 1-50 తె-వా, 2-00 హైదరాబాదు వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కరంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు 7-30 పుస్తక సమీక్ష ఎ. రమావతిరావు 7-45 రాగం, తానం, పల్లవి 8-00 (ఢిల్లీనుండి కిలె), 8-40 విరామ సంగీతం 8-45 హాసన్ మహమ్మద్ 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రకటనలు, 9-45 అఖిలభారత మూవీ కార్యక్రమము 10-00 మరాఫత్ పాస్సేజ్: మల్టీనేషన్ 10-30 వార్తా పఠన మాచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి
89.42 మీ (3355 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వి. కుప్పస్వామి: వయొలిన్ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 టి. సులోచన: వీణ 1-10 హైదరాబాద్ వలె, 2-00 వార్తా పఠన మాచన, టి. సులోచన: వీణ 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వార్తా పఠన మాచన, ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 నేటి విశేషం, 7-35 చల్లపల్లి కృష్ణమూర్తి 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 తె. వీరస్వామి: వాదస్వరం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, సాహిత్య పరిచయము భోజరాజీయము ప్రసంగము, బృందగానము తెలుగు రచన: క్రియలు ప్రసంగము ఎస్. వెంకటేశ్వర శాస్త్రి 12-10 గానమధ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తె. రామస్వామి: వాదస్వరం 1-50 లలిత సంగీతం: తె, ఎస్. వీరరాఘవన్ 1-50 తె-వా, 2-00 వార్తాపఠన మాచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, శరణంభవ కృష్ణా తరంగం, తెలుగు నిరూపణ ప్రసంగం డా॥ ఆర్. ఎల్. ఎస్. శాస్త్రి పురాణ కాలక్షేపము-భాగవత వార్తావాహిని ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, ఫిల్మ్ గీతము విశేషాలమిటి? చేయంగల విన్నపాలు, 7-30 ప్రసంగము 7-45 రాగం, తానం, పల్లవి 8-30 రేడియో న్యూస్ రీల్. 8.40 వాద్య సంగీతం 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతము 9-30 ప్రకటనలు. 9-45 ఆంగ్ల ప్రసంగం 10-15 సంగీతరూపకములు మండిపాటలు ముద్దుగోపాల 10-35 వార్తావరణ మాచన, ప్రసార సమాప్తి.

తిరుమల-తిరుపతి దేవస్థానం వారి కృషి
రాష్ట్రదేవాలయాల మంత్రిణి వివరణ

హైదరాబాద్, డిసెం 11

తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన తిరుపతిలో 6 విద్యా సంస్థలు, తిరుమలలో 5 విద్యాసంస్థలు, మద్రాసు రాష్ట్రంలోని వెల్లూరులో ఒకటి, ఢిల్లీలో ఒకటి నిర్వహించ బడుచున్నాయని రాష్ట్రదేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి నిన్నటి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ॥ బాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు చెప్పిన జవాబులో పేర్కొన్నారు.

ఎగువ తిరుపతిలో శ్రీ॥ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాకారంలో 6 చిన్న దేవాలయాలు వున్నాయనీ, దిగువ తిరుపతిలో శ్రీ॥ గోవింద రాజ స్వామి వారి ఆలయంలోనే మరో 2 పెద్ద దేవాలయాలు వున్నాయనీ (కోదండ రామస్వామి, కపిలేశ్వర స్వామి వార్ల ఆలయాలు) యివేగాక 18 చిన్న దేవాలయాలు కలవని తిరుచానూరులో శ్రీ॥ పద్మావతీ అమ్మవారి ఆలయం కలుపుకొని 8 చిన్న దేవాలయాలు వున్నవని దేవాలయాల మంత్రిణి తెలియ చేశారు.

పంచాయత్ సమితులు, జిల్లాపరిషత్తుల సవరణ బిల్లు
ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 11

సంయుక్త సెలెక్టు కమిటీ అందజేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు జిల్లాపరిషత్తుల (సవరణ) బిల్లులో యెట్టి మార్పులూ చేయకుండానే సభ సేడు ఆమోదించింది.

పంచాయత్ సమితులు, జిల్లాపరిషత్తుల కాలపరిమితిని 5 సంవత్సరాలకు యీబిల్లు క్రింద పెంచుట జరిగింది.

పార్లమెంటు, శాసనసభ, శాసన మండలి సభ్యులు పరిషత్తు లేక సమితి అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికైతే యెన్నికైన 15 రోజులలో పార్లమెంటు లేక శాసనసభ లేక శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా ఇస్తేనే అట్టిపదవిలో ఉండుటకు వీలుకుంటుంది.

ఒకేవ్యక్తి జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగాను పంచాయతీసమితి అధ్యక్షుడుగాను లేక పంచాయతీ కమిటీ అధ్యక్షుడుగాను కాకుండుటకు వీలులేదు. కౌన్ముని సిపలు అధ్యక్షుడు లేక సర్పంచ్ సమితి అధ్యక్షతకు యెన్నుకోబడితే లేక సమితి అధ్యక్షుడు పరిషత్తు అధ్యక్షతకు యెన్నుకోబడితే మొదటి పదవులను వదలుకోవాల్సి ఉంటుంది.

బిల్లులో కొన్ని అధికార పదవరణలు చేర్చబడినవి. పరిషత్తులు, సమితులు స్థాయీసంఘాలను సింగిల్ వాన్ ట్రాన్స్‌ఫరేబుల్ ఓటుద్వారానిష్పత్తి ప్రాతిపదికపై యేర్పాటు చేయాలనట ముఖ్యమైన సవరణ ప్రతిపక్ష సభ్యులు చేసిన పెక్కు సవరణలను తోసివేసిన తరువాత యీబిల్లు ఆమోదింప బడింది.

రక్షణనిధికి హైదరాబాదు స్టేటు ఫిలిం వాణిజ్య మండలి భూరి విరాళం

హైదరాబాదు డిసెం 11

హైదరాబాదు స్టేట్ ఫిలిం వాణిజ్య మండలి తరపున జాతీయ రక్షణ నిధికి రూ. 30 వేలు విరాళం రేపు పాయింగోము యిక్కడ రిట్టు హోటల్‌లో జరిగే సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ॥ నీలం సంజీవరెడ్డికి అందజేయబడుతుంది.

నిధి సమర్పణ సమావేశానికి అర్థిక, కార్మిక శాఖల మంత్రులు శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, బి.వి. గురుమూర్తి, నగర మేయిర్ రాజీకుమారి దేవి, పోలీసు యిన్స్పెక్టరు జనరల్ శ్రీ॥ ఎ. కె. నంబియార్, పోలీసు కమిషనర్ శ్రీ॥ సి. రంగస్వామి అయ్యంగార్, అధికారులు అనధికారులు ఫిలిం వాణిజ్య ప్రముఖులు పాల్గొనగలరని తెలుస్తున్నది.

1696 మంది భారత సైనికులకు ఆస్పత్రి చికిత్సలు

న్యూఢిల్లీ, డిసెం 11

చైనా దండయాత్ర అనంతరము గాయపడిన 1696 మంది భారత సైనికులకు ఆస్పత్రుల్లో చేర్చి చికిత్స జరిపిస్తున్నామని ప్రధాని శ్రీ॥ నెహ్రూ లోకసభలో తెలిపారు.

వీరిలో 861 మందికి మంచు కాటు వల్ల చికిత్స అవసరమైంది. 487 మందికి గాయాలున్నాయి. 390 మంది ఎక్కువగా బహుదూరము నాకా కష్టాలు పడి నడిచివచ్చిన దెబ్బకు ఓర్చుకోలేని వారున్నారు అని శ్రీ॥ నెహ్రూ వివరించారు.

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం 4412
హైదరాబాద్, డిసెం 11

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోలు)	(గ్రాములు)	
పాలకుంటలు బియ్యం	45-00	57-00
గుల్జాలు	48-00	59-50
కె. 19 నెంబర్లు	45-00	58-00
దొడ్డుబియ్యం	43-00	48-00
జవంగి	41-50	48-00
వానకరాంలు	46-00	49-00
అంగారుతీగెలు	62-00	64-00
గొట్టెబియ్యం	38-00	41-00
24 నెంబర్లు	62-00	65-00
ఎస్. టి. బియ్యం	60-00	61-50
సాంబార్లు	60-00	67-00
వరంగల్ సాంబార్లు	68-00	78-00
కుసుమబియ్యం	59-00	65-00
పచ్చజొన్నలు	84-00	85-50
చట్టిజొన్నలు	88-00	42-00
తెల్లజొన్నలు	50-00	56-00
పసుపు	168-00	170-00
యెల్లిగడ్డ	95-00	105-00
తెల్లనువ్వులు	80-00	100-00
ఆముదాలు	56-00	58-00
ధనియాలు	45-00	58-00
కుసుములు	65-00	68-00
ఇలాతిపల్కు పం॥	84-00	88-00
ఇలాతిపల్కు చిన్నది	68-00	68-70
జనప సిరోధుములు	64-00	70-00
కందులు పెద్దవి	51-00	54-00
కందులు చిన్నవి	46-00	50-00
మినుములు	59-00	64-50
పెసగలు	50-00	57-00
పెసలు	44-00	45-50
ఉలవలు	32-00	35-00
శెల్లం	49-00	56-00
మిరపకాయలు	200-00	280-00
చింతపండు	80-00	112-00
పువ్వుకు	75-00	105-00
పుల్లిగడ్డ	22-00	35-00
శర్బతి గోధుమలు	48-00	58-00
పత్తిగింజ	39-00	40-50
కందిపప్పు పెద్దది	70-00	72-00
కందిపప్పుచిన్నది	63-00	65-00
పెసగపప్పు	49-00	56-00
మినుపపప్పు	86-000	88-00
పెసరపప్పు	62-00	64-00
పక్కుమూ పె 10కిలోలు	16-50	13-56
కల్నిపిండి	25-00	25-12

ఈ ప్రకారము యీ రోజులయిన ధరలు వ్రాయించినాము గిట్టినపరుకు అందవచ్చునుతెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు
పసు బ్రాలరామపులుగారి చంద్రయ్య
ఫోన్ నెంబర్ - 4890
హైదరాబాద్, డిసెం 10

బంగారము	105-00
ఆర్నా టిపి	105-50
పవరను	80-00
వెండి [1.కిలో]	195-00
చిల్లర 10 గ్రాములు	2-05

ఎల్లారెడ్డి మునిసిపల్ ఎన్నికలు

ఎల్లారెడ్డి, డిసెంబరు 11

ఎల్లారెడ్డి మునిసిపాలిటీకి రెండవ పదకొండు సీట్లలో ఒకసీటు కిరత్వ స్థానము జనతా కాంగ్రెసునకు సంబంధించినది పోటీలేకుండా వెగ్గించుకోబడింది. మరియొక స్థానం 7 పబ్లాకులో ఆసీబుద్వారా వెగ్గింది. మొత్తములో 4 సీట్లు జనతా కాంగ్రెసునకు 7 పబ్లిక్ పార్టీలో పనిచేసినవారు ఇతరులకు (స్వతంత్రులు) లభించినవి. పోలింగ్ ఈనెల 6 వ తేదీన జరిగినది. 5 వ తేదీ నాడు ఫలితాలు ప్రకటించబడినవి.

జనతా కాంగ్రెసు తరపున నెగ్గిన వారు శ్రీ॥ ఎం. జగదీశ్వర్ గుప్త, శ్రీ॥ నరసింహారావు దేశపాండే, శ్రీ॥ శ్రీ భద్రయగుప్త, జాకంటి శివ్వయ్య (పారిజాత్), రిపబ్లిక్ పార్టీలో పనిచేసిన వారు మరియు ఇతరులు శ్రీ॥ పి. రామచంద్రరెడ్డి, శ్రీ॥ ఎల్. బాలాగౌడ్, శ్రీ॥ ఎస్. నాగభూషణం, శ్రీ॥ కొండా రాములుగుప్త, శ్రీ॥ ఎ. వీరయ్య, శ్రీ॥ ఎం. చిరంజీవులు గుప్త, శ్రీ॥ గులాం ముస్తఫా పటేల్ (అఫీలుద్వారా).

6700 గ్రామాల దొంగ గాంజా పట్టుబడి

రాజమండ్రి, డిసెంబరు 11

తూర్పు గోదావరి విజన్సీప్రాంతాలలో గత శనివారము రాత్రి ఎత్తైన ప్రాంతాలు దొరికిపోకుండ నీలయ్య, ముత్యాల వెంకటరావు అనువారల నుండి 6700 గ్రాముల గాంజాను వశపరచుకున్నది. వీరిద్దరిని అరెస్టుచేయుటకూడ జరిగింది.

కేరళ ప్రభుత్వాధీనంలో ఉన్న బంగారం
జాతీయ రక్షణ నిధికి సమర్పణ

త్రివేంద్రం, డిసెం 11

కేరళ ప్రభుత్వం అధీనంలోఉన్న బంగారము, ఆభరణాలు అన్నీ జాతీయ రక్షణ నిధికి యివ్వడానికి నిర్ణయించబడినట్లు ఒక ప్రకటన చెప్పుతోంది.

కేరళ ప్రభుత్వాధీనంలోఉన్న మొత్తం బంగారం 11 కిలోగ్రాముల 750 గ్రాములు ఉన్నట్లు తెలుస్తున్నది.

నేపాలో మరణించిన తొలి వాగన్ సైనికాధికారి

న్యూఢిల్లీ, డిసెం 11

నేపాలో చైనాదండయాత్ర సంకర్షంగా నవంబరు 17వ తేదీ నాటి కులకే నిహతుడైన అస్సాం రైఫిల్స్ దళంలోని కేరప్ అదో యీయుద్ధంలో మరణించినతొలి వాగన్ అధికారి.

ఆతడు వాగన్ యిన్ కమీషన్ ఆఫీసర్‌గా అస్సాం రైఫిల్స్‌లో పనిచేశారు.

సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్
టెండర్ నోటీసు

దిగువ సూచించిన వివరం ప్రకారం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వివిధ బొగ్గుగనులవద్దగల దిగువ భవనములకు శానిటరీ ఫిట్టింగుల సర్వాయికు పి. డబ్ల్యు. డి. మరియు ప్రఖ్యాత కంపెనీలలో రిజిస్టరయిన కంట్రాక్టర్లనుండి దిగువ సంతకం చేసిన వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

	పనిప్రదేశం పేరు	ఇరేడు	డిపాజిట్ పైకం పని అంచనాలో 1% ఇరేడు	టెండర్ ఫారం ఇరేడు	పూర్తి చేయు సమయము
		రు.	రు.	రు.	
I.	కొత్తగూడెం	99,800/-	998/-	5/-	6 నెలలు
II.	ఇల్లందు	81,800/-	818/-	5/-	,,
III.	బెల్లంపల్లి	54,600/-	543/-	10/-	,,
IV.	మందమరి	1,86,800/-	1,868/-	5/-	,,
V.	రామకృష్ణాపూర్	74,500/-	745/-	7/-	,,
VI.	రామగుండం	88,800/-	888/-	5/-	,,

(1) టెండర్లు 8-1-1963 మధ్యాహ్నం 12-0 గం. వరకు తీసుకోబడును.
(2) టెండర్లు 7-1-1963 సా॥ 4-0 గం. తెరవబడును.
(3) క్వాంటిటీల షెడ్యూలు స్పెసిఫికేషనులతో టెండరు ఫారమును పే మాస్టర్ కార్యాలయం సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O. ఆంధ్రప్రదేశ్ లేక డిప్యూటీ జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ బెల్లంపల్లి లేక సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ మెహర్‌మంజిల్ P. B. నెం. 18 పైగాలాబాద్ P. O. హైదరాబాద్-4 (ఆం. ప్ర)లలో కార్యాలయం వేళలలో ఉదయం 8-00 నుండి సా॥ 5-0 గం. మధ్యన పనికి ఎదురుగా పేర్కొనబడిన పైకం చెల్లించే యెడల 31-12-1962 వరకు అమ్మబడును.
(4) కోరబడిన డిపాజిట్ పైకము పే మాస్టర్ కొత్తగూడెం కాలరీస్ లేక డిప్యూటీ జనరల్ మేనేజర్ బెల్లంపల్లి లేక మేనేజింగ్ డైరెక్టర్ మెహర్‌మంజిల్ పైగాలాబాద్ P. O. హైదరాబాద్-4 కార్యాలయములలో నగదు లేక జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్ పేర బ్రాంచిపట్టి గవర్నమెంట్ సెక్యూరిటీలలో చెల్లించవలెను. ధరావతు పైకం రద్దు లేక సెక్యూరిటీలను టెండరుదారు జతపరచి అట్టి వివరములు టెండరు కలిగియున్న సీల్డు కవరుపై పేర్కొనవలెను. లేనియెడల టెండరు చెల్లనేరదు.
(5) గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు బాండుపై సంతకంచేయు సమయమున పనియొక్క అంచనా మొత్తములో 1% అదనపు ధరావతు పైకం జమకట్టవలెను.
(6) ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం పని నిర్వహించవలెను.
(7) ఏ కారణముచూపక ఏ టెండరయిన పూర్తిగా కాని లేక కొంత భాగంకాని లేక ఏ టెండరయిన లేక పూర్తి టెండర్లను అంగీకరించుటకు దిగువ సంతకం చేసినవారు హక్కుగలిగియున్నారు.

జనరల్ మేనేజర్
సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్
కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆంధ్రప్రదేశ్)

నేటి రాత్రి నేటి రాత్రి
అమరా ప్రొడక్షన్స్ సమర్పించు దేవర్ ఫిల్మ్స్
వీరపుత్రుడు (తెలుగు)
కా॥ బి. సరోజాదేవి, కన్నాంబ, ఎమ్.ఆర్.రాధ, ఎమ్.జి.రామచంద్రన్.
సాగర్- హైదరాబాద్ ఆటలు: 3-30, 6-00, 9-30.
మినర్వా- సికింద్రాబాద్ ఆటలు: 6-0?, 9-30.
లక్ష్మి- వరంగల్
శ్రీ మహల్- రాయ్‌చూర్
—హా. డి. విడుదల.

నేటి రాత్రి
పద్మినీ పిక్చర్స్ (మద్రాసు)
సమర్పించు:
దిల్ తేరా దీవాన

సంగీతం:
శంకర్ జైకిషన్.
కా॥ మీనాకుమారి, మాలాసిన్హా, సుశీల్ కుమార్, ప్రాణ్.
జమ్ ఆర్ (ఏర్ కండిషన్డు) హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.
"దిల్ తేరా దీవ

శ్రీ ఆదిరాజు వీరభద్రరావు సన్మానం

ఖమ్మంలో ఏర్పాట్లు, వారి జీవిత చరిత్ర గ్రంథావిష్కరణ కూడా

(స్వ. వి.)

ఖమ్మం, డిసెం 11

ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులు, పండిత శ్రీ ఆదిరాజు వీరభద్రరావు పంతులుగారి సన్మానం ఖమ్మం పట్టణంలో, శ్రీ జ్ఞాన విద్యుత్ప్రవాహి వ్యాంధ్ర భాషా నిలయ గ్రంథాలయ ఆధ్వర్యంలో ఈ నెల మూడవ వారంలో జరుపుటకు పెద్ద యెత్తున ఏర్పాట్లు జరుగుతున్నవి. గ్రంథాలయాధ్యక్షులు శ్రీ యస్. విశ్వనాథం, ఈ సందర్భంగా ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇదే సందర్భంలో ప్రఖ్యాత రచయిత, విమర్శకులు అయిన శ్రీ పుల్లాభొట్ల వేంకటేశ్వర్లు వ్రాసిన "శ్రీ ఆదిరాజు వారి జీవిత చరిత్ర" గ్రంథావిష్కరణ మహోత్సవము కూడా జరుపనున్నట్లు శ్రీ విశ్వనాథం తెలియజేశారు.

జోగిపేటలో అగ్ని ప్రమాదం

జోగిపేట, డిసెం 11

జోగిపేటలో యీ నెల 9 వ తేదీన స్థానిక హరిజనవాడలో పాసానిపేట శీర్వమ్మ గృహము అగ్ని ప్రమాదములో ధ్వంసమై సుమారు రు. 800 నష్టము వాటిల్లినది. సాయంత్రము ఆ యింటిలోని ఒక బాలిక దీపము ముట్టించుటలో పొరపాటువలన ఈ ప్రమాదము జరిగినదట. మండల్

12 వ వారం:

పద్మశ్రీ వారి:

సిరిసంపదలు

తా: వాగేశ్వరరావు, పావిత్రి, లేలంగి, గిరిజ, రమణారెడ్డి, సూర్యకాంతం.

రాహత్ మహల్

ముషీరాబాద్

రీగల్

హైదరాబాద్

ఆటలు: 6-00, 8-30

—తుపాకీండియా విడుదల.

బోండిలా దగ్గరి చైనా సేన

ఉపసంహరించుకోబడిన సూచన

న్యూఢిల్లీ, డిసెం 11

భారతీయ యుద్ధఖయిదీల రెండవ జట్టును డిసెంబరు 18వ తేదీన అప్పగించనున్నట్లు చైనామంది రెడ్‌క్రాస్ సంఘానికి అందిన టెలిగ్రాము జట్టి చూస్తే చైనాసైనికులు బోండిలా మండి ఉపసంహరించుకున్నట్లు తెలియుచున్నది.

రెండు రోజుల క్రితం చైనా రెడ్‌క్రాస్ సంస్థ భారతీయ రెడ్‌క్రాస్ సంస్థకు ఒక టెలిగ్రాం పంపుతు డిసెంబరు 19న 70 మంది యుద్ధఖయిదీలను దెరాంగ్ తోంగ్ దగ్గర అప్పజెప్పనున్నట్లు తెలిపారు. బోండిలా దగ్గర చైనీయులు ఉండరు గనుక అక్కడ తిండి సౌకర్యాలు యేర్పాటు చేయవలసినదని టెలిగ్రాం ద్వారా కోరుట జరిగింది.

అదేరోజు వాలాంగ్ దగ్గర 68గురు ఖయిదీలను అప్పగిస్తారట. తేజపూరు నుండి వాలాంగ్ వరకు మోటార్లు వెళ్ళు దారి లేనందున వీరిని హెలికాప్టర్ల ద్వారా తీసుకురావడానికి యేర్పాట్లు చేయాల్సియుంది.

లాంగ్జూకు 60 మైళ్లు దక్షిణాన "మిచుకా" దగ్గర రెండు అప్పజెప్పబడనున్న 17 గురు యుద్ధ ఖయిదీలను గూడా హెలికాప్టర్లద్వారానే తేవడానికి యేర్పాట్లు జరుగుచున్నవి.

ధంగాలోయలో చైనా సైన్యము కేంద్రీకరింపబడుచున్నట్లు తేజపూర్ నుండి అందిన సమాచారాన్ని విదేశీయాంగ మంత్రిత్వ ప్రతినిధి దృష్టికి తేగా ఆ విషయములో నమ్మకమైన వర్తమానం తమకేమీ అందలేదన్నారు.

కూకట్‌పల్లి మాజీసర్పంచ్ మృతి

కూకట్‌పల్లి, డిసెం 11

కూకట్‌పల్లిగ్రామము (హైదరాబాదు జిల్లా, పశ్చిమ తాలూకా)లో మాజీసర్పంచ్ శ్రీ సాయి నేని నారాయణ డిసెంబరు 9వ ఉదయము వారి స్వగృహమునందు పరమపదించి, వీరు గత పదు సంవత్సరములు గ్రామమునకు ఎంతయో సేవచేసి వీరి కుటుంబమునకు గ్రామస్థుల తరపున, పంచాయతీకమిటీ తరపున సంతాపము తెలియజేస్తూ తీర్మానించబడింది.

కాంగ్రెసు అభ్యర్థులు శ్రీ లింగారెడ్డి వెళ్ళి నష్టాన్ని పరిశీలించి జిల్లాకుండు సహాయము చేయుంతగలదని తెలిపారు. (స్వ. వి.)

14-12-62 నుండి గొప్ప విడుదల

ప్రసాద్ ప్రొడక్షన్స్

* ససురాల్ *

తా: రాజేంద్రకుమార్, సరోజాదేవి, సుభాషిణి, లలితాపవార్.

దర్శకత్వం: టి. ప్రకాశరావు

సంగీతం: శంకర్ జైకిషన్

మీ అభిమాన థియేటర్లలో

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

14-12-62 శుక్రవారం ఉ॥ 11-00 గం.

ఆటతో ప్రారంభం

నిజమైన స్నేహితులు, బంధువు మధ్యన సహృదయత, అభిమానముల వ్యత్యాసాన్ని గమనించండి.

సారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, లేలంగి, కన్నాంబ, పద్మనాభం, గిరిజ, శారద.

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

మరియు శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

—నవయుగ.

Edited printed and published by N. NrothamReddy M A. for the golkonda puabli cation Ltd at Golkonda printing press Hyderabad(A.P)

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

కొండతెగల అభివృద్ధి బ్లాకులు: మెదక్ ఎక్సైజు బకాయీలు: భద్రాచలం వంతెన

హైదరాబాద్, డిసెం 11

మూడవ ప్రణాళిక కాలానికి ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం 16 కొండతెగల అభివృద్ధి బ్లాకులను కేటాయించిందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రణాళిక వంచాయత్‌రాజ్ మంత్రి డా॥ చెన్నారెడ్డి తెలిపారు.

ఈ 16 బ్లాకులకుగాను శ్రీకాకుళం జిల్లాలో భాదగిరి బ్లాకు, విశాఖపట్నం జిల్లాలో చింతపల్లి బ్లాకు 1961-62 లోను, మహబూబ్‌నగర్ జిల్లాలో మన్నానూరు బ్లాకు 1962 ఏప్రిల్ 1 వ తేదీనుండియు ప్రారంభించబడినవని మంత్రి తెల్పజేశారు. మిగతా నాటిలో 1963-64 లో 8 బ్లాకులు, 1964-65 లో 4 బ్లాకులు, 1965-66లో 6 బ్లాకులు చెపట్టబడునని గూడ తెలియజేశారు.

షెడ్యూల్డు తెగల సంక్షేమానికి పెట్టు బడ్జెట్లలోనగూర్చేందుకు దేశీయ వ్యవహారాల మంత్రిత్వము, సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్, సహకార సంస్థల మంత్రిత్వము సంయుక్తంగా యీ పథకాన్ని అమలు పరుస్తున్నాయి.

పంచాయతి సమితుల్లోని ప్రోగ్రామ్ ఆఫీసర్లకు జీతం, ప్రమోషన్ అవకాశాలను మెరుగుపరచ ప్రతిపాదన జరుగుతున్నదని. వీరి స్కేలును 125-180 నుండి 140-250 రూపాయలకు పెంచాలని, ప్రమోషన్ అవకాశమున్నప్పుడు సీనియర్ ఇన్ క్రెడిట్ గేట్లుగా ప్రమోట్ చేయాలని అర్థ, గణాంకశాఖ డైరెక్టర్ ప్రతిపాదించారని డా॥ చెన్నారెడ్డి శ్రీ సత్యనారాయణరాజుకు చెప్పారు. మరొక సభ్యుని ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ కరువు ప్రాంతాలలో సహాయక కార్యక్రమాల అమలును గూర్చి వివరించారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయునపుడు యెనుప్రాంత గ్రామాలకు, కావులు అధికంగాయున్న గ్రామాలకు ప్రాధాన్యత యివ్వబడునని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి ఒక సభ్యునకు తెలిపారు. మంత్రి మరొక ప్రశ్నకు జవాబిస్తూ మచ్చాసు సరఫరా చేయుటకుంగీకరించిన మొత్తం విద్యుత్తును రాష్ట్ర బోర్డు వినియోగించుకోనుటలేదన్నారు.

సబ్ ఓవర్‌సీర్లుగా 8 యోర్లు పని చేసిన తర్వాత అప్పర్ సబార్డినేటు సబ్ ఓవర్‌సీర్లు మాపర్ వైఅర్లుగా ప్రమోట్ చేయబడుటకు అర్హతను పొందుతారని, ఈ విషయంలో అవిభక్త హైద్రాబాద్ రాష్ట్రమునుపరిచిన నిబంధనలే పాటింపబడు చున్నవని మరొక సభ్యునకు మంత్రి జవాబు ఇచ్చారు.

1962 జూన్ 16 వ తేదీ నాటికి మెదక్ జిల్లాలో ఎక్సైజు బకాయిల మొత్తమూరు. 76,88,440 వుండిందని, దెట్ట ఎన్ను, హత్కేమాలిశాన మొదలగు యెడ్లుల క్రింద బకాయీ పడ్డ యీ మొత్తం వసూలుకయియింతవరకే ప్రత్యేక పద్యమ మారంభింపబడిందని, వసూళ్ళకై కావలసిన సిబ్బందినిగూడ ప్రభుత్వం మంజూరు చేసిందని, న్యాయ స్థానాలనుండి పేర్కొన్నదు జారీ అయిన సందర్భాలలో మాత్రము వసూలు చేయుటలేదనిఎక్సైజుమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు శ్రీ యం. భాగారెడ్డికి తెలిపారు.

బంజరు భూములను భూములు లేని పేదరయితులకు కేటాయించువిషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని శ్రీ వి. విశ్వేశ్వరం రావుప్రశ్నకు ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబు యిచ్చారు.

భూకమతాల గరిష్ట పరిమితిచట్టం క్రింద కమతాల పరిమితిని అమలుపరచుటకై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ డిప్యూటి తహసిల్దార్, ఒకయు.డి.సి, ఒకఎల్.డి.సి. చొప్పున ప్రతిరెవిన్యూడివిజనుకు ప్రత్యేకసిబ్బంది మంజూరీ యివ్వబడిందని, ప్రతి ఏడు రోజులకొకవ్యాయం ఆర్. డి. ఓ. పరిధిని పిలిచి పర్యవేక్షిస్తుంటాడని, ప్రతిపెండింగ్ కలెక్టర్లను రెవిన్యూబోర్డు నివేదికలను తెప్పించి పరిగణిని పరిశీలిస్తున్నదని, ప్రభుత్వ రెవిన్యూ బోర్డుమండ పూర్తి వివరాలను పొందుచున్నదని, యింతవరకు అదనపు భూములేవీ ప్రభుత్వం వశపరచుకొనలేదని ఆర్థిక మంత్రి తెలిపారు.

భద్రాచలంరోడ్డుగోదావరిపై వంతెన 1964 మార్చివరకు పూర్తగు పని ఆశించబడుచున్నదని, వంతెన నమూనాలను కేంద్రం ఒకటి రెండు మాసాలలో అంగీకరిస్తే తప్పక 1964 మార్చివరకు నిర్మాణం పూర్తవుతుందని కమ్యూనికేషన్ మంత్రి శ్రీ అహమద్ అలీఖాన్ ఒక ప్రశ్నకు జవాబిచ్చారు.

ఇంతకు సభ్యుడడిగిన ప్రశ్నకు వ్యవసాయమంత్రి శ్రీ వి. అలరామరెడ్డి సమాధానమిస్తూ కాయకొనుగోలుపై ప్రభుత్వం ట్రాక్టర్లను సరఫరా చేయుటకు 1960 - 61 లో రు. 5 02,780 మరియు 1961-62లో రు. 2,65, 00 ఖర్చుపెట్టినదని, ప్రతి ట్రాక్టరు 50 మంది 100 యెకరాల పై వ్యాసికి వినియోగ పడుతుందని చెప్పారు.

భారత సైనిక అకాడమీలో వీడ్కోలు విన్యాసం

రాష్ట్రపతిచే వందన స్వీకారం

న్యూఢిల్లీ, డిసెం 11

దెహ్రాడూన్‌లోని భారత సైనిక అకాడమీలో వీడ్కోలు విన్యాసము చాలా ఉదాత్తంగానూ ప్రభావంతంగానూ నిన్న జరిగింది. రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వందన స్వీకారంచేశారు ఆయన అకాడమీకి ప్రశంసా చిహ్నాలు బహూకరించారు. ఇందువల్ల ఈ సంస్థ కాన్నిద్విగుణీకృతమయిన ప్రాధాన్యము వచ్చింది.

అందమయిన నల్లని యూనిఫారాలు ధరించిన అయిదుగురు ఘనాకాడెట్లతో సహా 870 మందికి పైచిలుకు యువసైనిక శిక్షణార్థులు అడుగుతప్పకుండా, యొకో శలుందా గావ్రిదర్శిస్తూ ఈ విన్యాసంలో పాల్గొన్నారు. వారి కరవాలాలు, తుపాకీ పై ఉండే కత్తులు సూర్యోదయ కాంతులలో తళతళ మెరుస్తూ కనుల పండువచేశాయి.

ఈ అకాడమీలో 80వ, 81వ, రెగ్యులర్ యువసైనిక శిక్షణార్థులు, 16వ జాతీయ విద్యార్థి సైనికదళాలు 16వ, 17వ పాంతికి పట్టభద్రులు, ప్రత్యేక ఆఫీసర్ల శిక్షణ యూనిట్ కోర్సులకు చెందినవారు శిక్షణ పూర్తి చేసుకొన్న సందర్భాన్ని పురస్కరించుకొని కూడా ఈ విన్యాసం నిర్వహించబడింది.

ఈ విన్యాసానికి ఇంటిలిజన్ కాడెట్ అకాడమీ అండర్ ఆఫీసర్ పి. నారాయణ్ నాయకత్వం వహించారు. ఈయనకు "అన్ని విభాగాల ఉత్తమశిక్షణార్థి ఎంచుకోబడినందుకు" గౌరవపురస్కారంగా ఇచ్చేకత్తి, 9 వ రెగ్యులర్ కోర్సుకు చెందిన తన చెస్టు లో "అర్హతాక్రమంలో ప్రథమస్థానం గెల్చుకున్నందుకు" బంగారు పతకం లభించాయి. ఈ రెగ్యులర్ కోర్సులో వాల్గవ రకంలో అర్హతాక్రమంలో ద్వితీయ స్థానం సంపాదించుకున్న జంటిల్మన్ కాడెట్ అండర్ ఆఫీసర్ ఎం. వి. ఎస్. శాండట్‌కు రజత పతకం, 16వ పాంతిక కోర్సులో అర్హతాక్రమంలో ప్రథమ స్థానం గెల్చుకొన్న జంటిల్మన్ కాడెట్ కార్పొరల్ డి.ఎస్. చీమూకు రజత పతకం లభించాయి. 81 వ రెగ్యులర్ కోర్సులో 8వ చెస్టులో అన్ని విభాగాల ఉత్తమ శిక్షణార్థిగా ఎన్నికైనందుకు ఆర్. కె. వానావతి గౌరవ పురస్కారంగా కత్తిని బహూకరించబడింది

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌కు కమాండెంటు బ్రిగేడియర్ వి. ఎస్. భగత్ స్వాగతం చెప్పారు. రాష్ట్రపతికి "రాష్ట్రీయనందనం" సమర్పించబడింది. ఆటతర్వాత ఆయన కమాండెంటు, అండర్ ఆఫీసర్ పి. నారాయణ్ వెంటరాగా విన్యాసాన్ని తిలకించారు.

అమెరికా రాయబారి వాషింగ్‌టన్ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెం 11

అమెరికా రాయబారి కె. కె. గాల్‌బ్రెత్ రేపు ఉదయం వాషింగ్‌టన్ వెళ్ళుతున్నారు. వీరు తమ ప్రభుత్వంతో భారత సరిహద్దు వివాదం యునైటెడ్ స్టేట్స్ ఇస్తున్న ఆయుధ సహాయంగూర్చి సంప్రదించగలరని భావింపబడుతున్నది. గాల్‌బ్రెత్ వచ్చి రోజులపాటు వాషింగ్‌టన్‌లో ఉండి వస్తారు.

ఆకాశవాణి కవి సమ్మేళనం

న్యూఢిల్లీ, డిసెం 11

ఈనెల 9 వ తేదీ సాయంత్రము ఆకాశవాణి "వీర్‌రస్" అనే కవి సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా ఈ క్లిష్టసమయములో ప్రజలలో ఉత్సాహం కలిగించే కవుల వీరరస ప్రధానమయిన కావ్యగానం ఎంతో అవసరమని, పూర్వము జాతీయోద్యమంలో ప్రజలలో దేశభక్తి, త్యాగశీలత రేకెత్తించడానికి కవులు గొప్ప కృషిచేశారని, వారానని మళ్ళీ ఇప్పుడు చేయవలసి ఉన్నదని అన్నారు.

ఆకాశవాణి ఆడిటోరియమ్‌లో అహూతులయిన వేద్దల సమక్షములో ఈ కవి సమ్మేళనం నిర్వహించబడింది. 30మంది సుప్రసిద్ధ హిందీ కవులు ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

దేశంలోచైతన్యం

కేంద్రమంత్రి డా॥ హుమాయూన్‌కబీర్ ప్రశంస

న్యూఢిల్లీ, డిసెం 11

న్యూఢిల్లీలో డిసెంబరు 8వ తేదీన శనివారం నాడు ప్లానింగు, వాస్తుశాస్త్ర పాఠశాలమందిరంలో చిత్రాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్రవైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ ఇటీవలివంఘటనలమూలముగా భారతదేశంలో గొప్పచైతన్యం కలిగిందనీ జాతీయాన్తర్వ సమైక్యమై ఆపాయాన్ని ఎదుర్కొనానికి సన్నద్ధమైందని అన్నారు. ఆయనతనప్రసంగం కొనసాగిస్తూ ప్రజలలో కలిగిన ఇటువంటి ఉత్సాహాన్ని వ్యర్థంకాకుండా చూచి దానిని సరియైనమార్గంలోకి మళ్లించవలసి ఉన్నదని అన్నారు. ఈ ప్రదర్శనలో అమ్మకాలమూలముగా వచ్చే ధనం జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇవ్వడానికి విద్యార్థులు నిర్ణయించడం ఎంతోసమంజసంగా ఉన్నదని ఆయన అన్నారు.

4 వేల వాడకందార్ల సహకార సంఘాలు

నిర్వహణకు జాతీయసలహా బోర్డు నిర్ణయాలు

న్యూఢిల్లీ, డిసెం 11

వాడకదారుల స్టోర్స్ శాలూకు ఎగ్జిక్యూటివ్ నిబ్బందికి శిక్షణయిచ్చే కార్యక్రమం నిర్వహణకు అనుసరించవలసిన సూత్రాలు నేడిక్కడ కేంద్ర సహకార ఉపమంత్రి శ్రీ యస్.ఎన్. మిశ్రా అధ్యక్షతక్రింద జరిగిన వాడకదారుల సహకార సంఘాల జాతీయ సలహాబోర్డు సమావేశములో ఖరారు చేశారు. దేశములోని నగర ప్రాంతాలలో 200 టోకు వ్యాపార స్టోర్సు, 4,000 ప్రాథమిక వాడకందార్ల సహకార సంఘాలు వెలకొల్పాలన్న కేంద్ర పథకంప్రకారం నిర్ణయము జరిగింది.

శిక్షణపొందిన ప్రతి వంద మంది వుంటేనే సహకార రోడ్డుమంత విజయవంతము అవుతుందన్న లోగడి అనుభవసందర్భాన్ని 4,000 మంది సేల్స్‌మెన్, 4 వేల మంది ప్రాథమిక సంఘాల మేనేజర్లు, టోకు వ్యాపార స్టోర్సుకు 200 మంది ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, 15 మంది జాయింటు రిజిస్ట్రార్లు, 200 మంది ఆడిటర్లు చెట్లలో సహా అన్నిరకాల ఉద్యోగులకు శిక్షణయివ్వడానికి ఈ బోర్డు పథకాన్ని రూపొందించింది. ఈ నెల మూడవ వారములో మద్రాసులో గాని లోనాయిలోగాని 15 మంది జాయింటు రిజిస్ట్రార్లకూ, 60 లేక 75 మంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకూ రెండు వారాల శిక్షణ యిస్తారు. టోకువ్యాపార స్టోర్సుకు చెందిన మిగిలిన 110 మంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు 1963 ఏప్రిల్-మే నెలలో మరో మూడు వుపన్యాసాల కోర్సులు నిర్వహించి శిక్షణయిస్తారు. జాతీయ సహకార సమాఖ్య శాలూకుకేంద్రం సంఘము ప్రభుత్వ ధనసహాయముతో ఈ కోర్సును నిర్వహిస్తుంది. ఇతర సలహా కార సంఘాల శిక్షణ కార్యక్రమాలు త్వరలో ఖరారు చేస్తారు.

కంపాలాకు శ్రీమతిలక్ష్మీమీనన్ పయనం

న్యూఢిల్లీ, డిసెం 11

విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలో స్టేట్ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ డిసెంబరు 10వ తేదీన కంపాలాకు బయలుదేరారు. ఆమె అక్కడ ప్రధాన మంత్రి మిల్టన్ ఒబోటేను, ఇతర నాయకులను కలుసుకొని వైదేశిక వ్యవహారాలు, యుద్ధవిరమణ ప్రతిపాదనలను గురించి వారికి వివరిస్తారు. శ్రీమతి మీనన్ డిసెంబరు 12న వైరోవికి తిరిగివస్తారు. టాంగనీకా నాయకులతో మళ్ళీ సంప్రదింపులు జరిపే నిమిత్తం ఆమె ఆ మరునటి రోజు ఉదయం దార్-ఎస్-సలాంకు బయలుదేరి వెళ్ళుతారు.

తమవాయుపరిధిని ఇండియా ఉల్లంఘిస్తున్నదట

భారత ప్రభుత్వానికి పెకింగ్ ఆక్షేపణ పత్రం

పెకింగు, డిసెం 11

నిన్న భారత విమానాలు 9 సార్లు టిబెట్ భూభాగముపై ఎగిరాయని తమ వాయుపరిధిని ఉల్లంఘించాయని చైనా విదేశాంగమంత్రాంగం నేడు పెకింగ్‌లోని భారత దౌత్యప్రతినిధికి ఆక్షేపణపత్రమును అందజేసింది.

నవచైనా వార్తాసంస్థకథనం-వరుసగా చైనా ఈశాన్యింపు చర్యలు అపివేయమని భారతప్రభుత్వాన్ని కోరింది భారత ప్రభుత్వం ఈ హెచ్చరికను పాటించకపోతే అందువలన ఉత్పన్నమయ్యే పరిణామాల బాధ్యత భారతదేశానిదేనని చైనా ప్రభుత్వం ఈఉల్లంఘనల సహనంబోదని తెలిపిందట.

భారతప్రభుత్వం యుద్ధ విరమణను చైనాసైనికుల ఉపసంహరణను భగ్నం చేయదలుచున్నదా? అని ఈ ఆక్షేపణ పత్రంలో ప్రశ్నించిందింది.

చైనా అరోపణల ఖండన

న్యూఢిల్లీ, డిసెం 11: చైనావాయు పరిధిని భారత విమానాలు ఉల్లంఘించాయన్న ఆరోపణను భారత విదేశాంగమంత్రాంగప్రతినిధి ఒకరుఖండించారు. చైనాయే శాంతిని యిట్టి అతూతల్పనలు చేస్తున్నదని భారత విమానాలు అతక్రమించనేలేదని వీరు తెలిపారు.

పళ్ళంరాజు, విద్యాలంకారులకు జోహార్లు

రాష్ట్ర శాసనమండలి సభ్యులచే

హైదరాబాద్, డిసెం 11

రాష్ట్ర అటవీ పశుసంవర్ధక శాఖల పూర్వ మంత్రి శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు, పూర్వ హైదరాబాద్ రాష్ట్ర మాజీమంత్రి పండిత వినాయక రావు విద్యాలంకార్ ప్రభృతుల మృతికి సంతాపము తెలుపుతూ రాష్ట్రశాసన మండలి నిన్న హృదయపూర్వక తీర్మానము చేసింది. నిన్నటి శాసనమండలి సమావేశములో ఈ సానుభూతితీర్మానాన్ని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణారెడ్డి ప్రతిపాదిస్తూ కీ. శే. పల్లిపూడి పళ్ళంరాజు, పండిత వినాయక రావు విద్యాలంకార్ రాష్ట్రమునకు చేసిన సేవను, కార్యదీక్షను ప్రస్తుతించి వారికి జోహార్లు అర్పించారు.

పత్రికల వాయకులు శ్రీ మక్దుం మొహియుద్దీన్, స్వతంత్ర గ్రూప్ నాయకుడు శ్రీ పి.ఆర్. నాయుడు, శ్రీయుతులు డి.వి. సుబ్బారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య మృతి పట్ల ఇచ్చిన ప్రముఖుల సేవా నిరతిని, అకుంఠితదీక్షతిని ప్రస్తావించి నివాళులర్పించారు. శాసనమండలి సభ్యులు శ్రీ మాడపాటి హనుమంతరావు సభ్యులు తెలిపిన అభిప్రాయాలతో తాము యేకీభవిస్తున్నామన్నారు. శ్రీ పళ్ళంరాజు, వినాయకరావు విద్యాలంకార్ల మృతికి విచారసూచకముగా సభలో 2 నిమిషాలు మౌనం పాటించిన తరువాత సమావేశం మరుసటికి వాయిదాపడింది.

పెకింగ్ ప్రసారాల్లోని హిందీ కంఠస్వరం

ఎవరిదో కనుగొనడానికి వీలైన దర్యాప్తులన్నీ చేయిస్తామని శ్రీ నెహ్రూ

న్యూఢిల్లీ, డిసెంబర్ 11

భారతదేశ ప్రజలను ఉద్దేశించి పెకింగ్ రేడియో ద్వారా హిందుస్థానీలో జరుగుతున్న బ్రాడ్‌కాస్టులందు మాట్లాడుతున్న గొంతు ఎవరిదో గుర్తుపట్టడానికి లోకసభలో ప్రధాని శ్రీ నెహ్రూ నేడు అంగీకరించారు.

శ్రీ రామమనోహర్ లోహియా నేడు పెకింగ్ రేడియో హిందీప్రసారాలపు వాడుక అవుతున్న గొంతు భారతీయ మహిళదేనా అయితే భారతయుద్ధ ఖైదీల్లో ఎవరికైనా యీ ప్రసారాలపై బలవంతాన వాడుతున్నదేమో దర్యాప్తు చేయించారాలని అడిగారు.

శ్రీ హేంబారువా అగొంతు ఒక భారతీయ యువతి కంఠస్వరంవలె ఉన్నదని తెలిపారు. శ్రీ నెహ్రూ తాగొంతుక వినలేదన్నారు. అస్వరం కొద్దిగా వాసిశాస్వరంవలె ఉంటుందని శ్రీ హేంబారువా చెప్పారు.

ఆమెఎవరో భారతరాయబారి ద్వారా కనుక్కోగలరాఅని కొందరు ప్రశ్నించగా, అటువంటి దర్యాప్తు చేయించవచ్చునాని శ్రీ నెహ్రూ అసౌన్వర్ పేలెమిటో, తలితండ్రులెవరో, ఏజాతివారో కనుక్కోవడం చాలాకష్టమనీ అయినా ప్రయత్నిస్తామనీ శ్రీ నెహ్రూ తెలిపారు. ఒకటి మాత్రంనిజం. జాగాహిందీవచ్చినవారి స్వరమేఅది అని శ్రీ లు తున్నది. కాబట్టి ఆ అసౌన్వర్ భారతదేశం వారైనా కావాలి లేదాఇండియాలో జరుపుకాలంగాఉంది హిందీ బాగా పేర్చిన చైనావారైనా కావాలి అని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

అస్వరం ఎవరిదో దర్యాప్తు జరిపిస్తామని, సమాచార ప్రసారశాఖల మంత్రి శ్రీ బి.గోపాలరెడ్డి పరిశీలించి యిస్తాఖాన్ని సమయంలో శ్రీ నెహ్రూ తోడ్పాటుకలిగించగిని పై అంశాలు తెలిపారు.

ముందుగా రాజకీయ విశేషాలేవైనా పెకింగ్ రేడియో ప్రసారం చేసినతరువాత అనే ఆలిండియా రేడియో చెయ్యగలుగుతున్నదనీ మరికైనా గూఢచారులకు లేదా వారి భారత ఏజంట్లకు రహస్యమైన సమాచార ప్రచార సౌకర్యాలు లేకుంటే యీవిశేషాలు ఆలిండియా రేడియోకన్న పెకింగ్ రేడియో ముందుగా ఎలా ప్రసారంచేయగలుగుతున్నదనీ శ్రీ హన్. విశ్వనాథ్ ప్రశ్నించారు. దానికి శ్రీ గోపాల్ రెడ్డి జవాబిస్తూ యీప్రశ్న హోంశాఖకు చేయండిఅని సలహాయిచ్చారు. ఈ విషయమంతా విచారణ గానిస్తయం పెకింగ్ వార్తా ప్రసారాలు వినలేదనిఆయన తెలిపారు. ఆలిండియా రేడియోలోపని అసౌన్వర్లుతమ పేర్లు చెప్పుకుంటాట్టి పెకింగు ప్రసారాలు ఎలుచేస్తున్నది కనుగొనజాలమన్నారు.

పెకింగ్ ప్రసారాలు వినిపించకుండా చేయరాదా అన్న ప్రశ్నకాయన సమాధానిచే పేర్కొనకూడా మన ప్రసారాలు వినిపించకుండా చేయకపోతుందా అన్నారు. పెకింగ్ ప్రసారాలు వినడం నేరంగా ప్రభుత్వం అదే నిస్తుందాఅని శ్రీ హేంబారువా వేసిన ప్రశ్నను స్పీకర్ నిరాకరించారు.

రక్షణనిధి సేకరణకు ప్రదర్శనల విరాళం

కళాకారులకు పారితోషిక కమిటీ విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెం 11

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రక్షణ నిధికి ఇతోధికంగా విరాళాలు సేరించడానికి వీలుగా తమ ప్రదర్శనలను విరాళంగా ఇచ్చి తద్వారా నిధిని యెక్కువచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారితోషిక కమిటీ, ప్రముఖ జాతీయ కళాకారులందరికీ విజ్ఞప్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారితోషిక కమిటీ సాంస్కృతికసంఘము. అటువంటి ప్రత్యేకసాలను సంతోషపూర్వకంగా నిర్వహించడమేకాక వారి ప్రయాణఖర్చులనూ, భోజన వసతి సౌకర్యాలనయ్యే ఖర్చులను కూడా భరిస్తుంది.

సమాకరించదలచిన కళాకారులందరూ దయచేసి సాంస్కృతిక కార్యక్రమాల సంఘం కన్వీనరు -(శేరాఫ్ సమాచార పౌరసంబంధాలశాఖ హైదరాబాదు-)లో సంప్రదించవచ్చు.

ధరలు పెంచితే ప్రభుత్వం సహించదు

జమ్మికుంట సభలో శ్రీ పి.వి. హెచ్చరిక

కరీంనగర్, డిసెం 11

ఆహారధాన్యాల ధరలు పడిపోయినందుకు రైతులు బాధపడవలసిన అవసరములేదం వీటికి సరైనమయిన ధరలు నిర్ణయించేందుకు రాష్ట్రప్రభుత్వము కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోందని రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జమ్మికుంటలో గతశనివారం జరిగిన పూర్వవిస్తరణ బ్లాక్ వర్సంచ్ల సమావేశములో తెలియజేశారు దేశంలో ఏర్పడిన అవాంతర పరిస్థితులను ఉపయోగించుకొని వ్యక్తులు అక్రమ లాభాలు పొందదలిస్తే ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. వైజాగ్ రాష్ట్రమును ప్రత్యేకపుటించుటకై ప్రతిపక్షాలు సంసిద్ధములవాలని రాష్ట్ర న్యాయ, సమాచారశాఖలమంత్రి విజ్ఞప్తిచేశారు తరువాత పూర్వ విస్తరణబ్లాక్ ప్రతినిధి మాట్లాడుతూ యీ బ్లాకు మంచి రక్షణనిధికి 5 లక్షలు విరాళము సేకరించగలమన్నారు. మరునాడు తోటపల్లిలో జరిగిన సభలో రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. రక్షణనిధికి విరాళముగా నగదు, నగలు సమర్పించబడినాయి. స్థానికులు 70వల్లంలియం నిధికి సమర్పించారు. సుల్తాన్‌పూర్ పూర్వవిస్తరణ బ్లాక్ ప్రతినిధి శ్రీ బి. రాములు ఎం.ఎల్.ఏ. సభలో మాట్లాడుతూ తమప్రాంతంలో రక్షణ నిధికి 5 లక్షల విరాళం వసూలు చేయగలమని వాగ్దానము చేశారు.

"అలిండ్" కేబుల్స్‌ద్వారా విద్యుత్ ప్రసరించనివ్వండి!

మీ గృహములకు లేక కర్మాగారములకు అవసరమయ్యే యెడల "అలిండ్" కేబుల్స్ ఉపయోగించేయెడల వాటి వాణ్యతల సత్యమును మీకే తెలియును.

"అలిండ్" ఇన్సులేటెడ్ కేబుల్స్

అల్యూమినియం ఇండస్ట్రీస్ లిమిటెడ్, కందార (కేరళ స్టేట్)చే తయారుచేయబడినవి.

ఐ. ఎస్. స్పెసిఫికేషనుల ప్రకారం ఇండియాలో తయారు చ